# ప్రజా తపన

prajathapana.com

News that matters




సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానంగా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 90 ఆదివారం 21 మే 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


# ఉగ్రవాదం వీడితేనే పాక్‌తో మైత్రి

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

**ప్రజా తపన ,న్యూఢిల్లీ :**

పొరుగుదేశమైన పాకిస్థాన్‌తో సంబంధాల విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. పాక్‌తో సాధారణ సంబంధాలనే భారతదేశం కోరుకుంటోందని, అలా జరగాలంటే ఆ దేశం ఉగ్రవాదాన్ని వదిలిపెట్టాలని, అది ఆ దేశ భాద్యత అని అన్నారు. జపాన్‌లో జరుగనున్న జీ-7 సదస్సుకు హాజరయ్యేందుకు నరేంద్ర మోదీ హిరోషిమా చేరుకున్నారు. దీనికి ముందు 'నిక్కీ ఆసియా' ఫైనాన్షియల్ న్యూస్‌పేపర్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ప్రధాని ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. సరిహద్దు ఉగ్రవాదానికి పాకిస్థాన్ మద్దతిస్తోందని, ఉగ్రవాదం, శాంతి అనేవి ఒకే ఒరలో ఇమడవని భారతదేశం పదేపదే చెబుతూ వస్తోంది. ఇటీవల గోవాలో జరిగిన ఎస్‌సీఓ విదేశాంగ మంత్రుల సమావేశం గోవాలో

02



# గ్లోబల్ లీడర్ గా ప్రధాని

**ప్రజా తపన ,న్యూఢిల్లీ:**



ఈసారి కూడా ప్రధాని నరేంద్ర మోడీ గ్లోబల్ లీడర్ అప్రూవల్ రేటింగ్‌లో అగ్రస్థానంలో కూర్చున్నారు. అమెరికాకు చెందిన కన్సల్టింగ్ సంస్థ 'మార్నింగ్ కన్సల్ట్' నిర్వహించిన సర్వే ప్రకారం ప్రధాని మోదీ 78 శాతం రేటింగ్‌తో ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేతగా నిలిచారు. ఈ సర్వేలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఆరో స్థానంలో, బ్రిటన్ ప్రధాని రిషి సునక్ 10వ స్థానంలో నిలిచారు. ఈ రేటింగ్‌లో 100 శాతం మందిలో 4 శాతం మంది ఎలాంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేయలేదు. 78 శాతం మంది ప్రజలు మాత్రం తమ మొదటి ఎంపికగా ప్రధాని మోడీని ఎంచుకున్నారు. ఆ తర్వాత స్విస్ అధ్యక్షుడు అలైన్ బెర్సెట్ 62 శాతంతో రెండోస్థానంలో ఉంటే... మెక్సికో అధ్యక్షుడు మూడో స్థానంలో ఉన్నారు. గ్లోబల్ లీడర్ అప్రూవల్ రేటింగ్‌లో ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ నాలుగో స్థానంలో నిలిచారు. ఆయనకు 53 శాతం మంది ఓట్లు వేశారు. ఇటలీ ప్రధాని జార్జియా మలోనీ 49 శాతం

02



## కేంద్ర పథకాలపై బీజేపీ రాష్ట్ర ప్రచార కమిటీ

**ప్రజా తపన ,విజయవాడ**

ప్రధాని మోదీ 9 ఏళ్ల పాలనా విజయాలపై రాష్టంలో ప్రచార కమిటీని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు నియమించారు. రాష్ట్ర ప్రచార కమిటి కన్వీనర్గా పార్టీ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డివ్యవహరిస్తారు. విష్ణువర్ధన్ రెడ్డితో పాటు మరో ఆరుగురు సభ్యులుగా నియామకం జరిగింది. మే 30 నుంచి జూన్ 30 వరకూ ఏపీలోని అన్ని వర్గాల ప్రజలను బీజేపీ యంత్రాగం కలవనుంది. మోదీ ప్రభుత్వం వల్ల లబ్దిపొందిన లక్షల మందిని కలిసి ప్రచారంనిర్వహిస్తారు. సమాజంలో అన్ని వర్గాల ప్రతినిధులతో కలిసి ప్రజలను చైతన్యవంతం చేసే ప్రయత్నం చేస్తారు. మోదీ ప్రభుత్వ విజయాలు - జగన్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజా భేరీ నిర్వహిస్తారు. 2024 ఎన్నికల లక్ష్యంగా ఏపిలో ప్రచారం నిర్వహిస్తారు.

# కొలువు దీరిన కర్ణాటక ప్రభుత్వం

**ప్రజా తపన ,బెంగళూరు:**

కర్ణాటక ముఖ్యమంత్రిగా సిద్దరామయ్య, డిప్యుటీ సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. ఎప్పుడెప్పుడా అని కాంగ్రెస్ అభిమానులంతా ఎదురు చూసిన ఈ కార్యక్రమం ఘనంగా ముగిసింది. కంఠీరవ స్టేడియం వేలాది మంది కార్యకర్తలతో నిండిపోయింది. సిద్ధరామయ్య, శివకుమార్ ప్రమాణ స్వీకారం చేసే సమయంలో ఒక్కసారిగా జనమంతా కేరింతలు కొట్టారు. చాలా సేపటి వరకూ ఆ ప్రాంతం వాళ్ల అరుపులతో మారుమోగింది. ఈ కార్యక్రమానికి కీలక నేతలు హాజరయ్యారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎమ్‌కే స్టాలిన్, బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ యాదవ్, పీడీపీ నేత మెహబూబా ముఫ్తీ, ఎన్‌సీపీ అధినేత శరద్ పవార్, జమ్మూకశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్ ఫరూక్ అబ్దుల్లా వేదికపై సందడి చేశారు. ప్రముఖ నటుడు, రాజకీయ నేత కమల్ హాసన్ కూడా వేదికపై కనిపించారు. అయితే...ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, సమాజ్‌వాదీ పార్టీ

02





## సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని రివ్యూ చేయాలి

**ప్రజా తపన ,న్యూఢిల్లీ:**

పాలనా వ్యవహారాలపై ఢిల్లీ ప్రభుత్వానికే అధికారాలుంటాయని గతంలో ఇచ్చిన తీర్పుని రివ్యూ చేయాలంటూ కేంద్రం ..సుప్రీం కోర్టుని ఆశ్రయించింది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం

02

# హైదరాబాద్‌లో అలియంట్ గ్రూప్




02

# వేదిక్ హెరిటేజ్ కారిడార్ ప్రారంభం

**ప్రజా తపన ,తిరుపతి:**

వేదాల్లోని విజ్ఞానాన్ని భావితరాలకు తెలియజేయడం కోసం శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం వేదిక్ హెరిటేజ్ కారిడార్ ప్రారంభించడం అభినందనీయమని టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి అన్నారు. ఎస్వీ వేదిక్ యూనివర్సిటీలో శనివారం ఆయన వేదిక్ హెరిటేజ్ కారిడార్ ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఈవో మాట్లాడుతూ, వేదాలు కొన్ని వేల సంవత్సరాల క్రితమే అంతరిక్ష విజ్ఞానం,

02



# ఉగ్రవాదం వీడితేనే పాక్‌తో మైత్రి

(మొదటిపేజీ తరువాయి)

జరిగినప్పుడు పాక్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో హాజరైనప్పటికీ, భుట్టోకు, భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌కు మధ్య ఎలాంటి ద్వైపాక్షిక చర్చలు చోటుచేసుకోలేదు.

కాగా, ప్రధానమంత్రి మోదీ తన ఇంటర్వ్యూలో చైనాతో సంబంధాల విషయంలోనూ పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. భారతదేశం ఎప్పుడూ శాంతినే కోరుకుంటుందని, అదే సమయంలో దేశ సార్వభౌమత్వం, గౌరవాన్ని కాపాడుకునేందుకు ఇండియా కట్టుబడి ఉంటుందని చెప్పారు. చైనాతో ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడాలంటే సరిహద్దు వివాదం విషయంలో శాంతియుత వాతావరణం ఉండేలా చూడాలని అన్నారు. పరస్పర గౌరవం, పరస్పర సున్నితత్వం, ఉమ్మడి ప్రయోజనాల ఆధారంగానే ఇండో-చైనా మధ్య భవిష్యత్ సంబంధాలు ఆధారపడి ఉంటాయన్నారు. సాధారణ సంబంధాల పునరుద్ధరణతో ఆయా దేశాలతో పాటు యావత్ ప్రపంచానికి లబ్ధి చేకూరుతుందని అన్నారు.రష్యా-ఉక్రెయిన్ యుద్ధం విషయంలో భారత్ వైఖరిపై సమాధానమిస్తూ, ఇండియా ఎప్పుడూ శాంతివైపే నిలబడుతుందన్నారు. రెండు దేశాల యుద్ధం వల్ల ఆహారం, ఇంధనం, ఎరువులు, నిత్యావసరాల ధరలు పెరిగి జనం ఇబ్బందులకు గురవుతారని, అలాంటి వారికి అండగా నిలిచేందుకు భారత్ ముందుంటుందని అన్నారు. ఇరుదేశాలతో సమాన సంబంధాలు కొనసాగించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని మోదీ చెప్పారు. జపాన్‌తో సంబంధాలను ప్రస్తావిస్తూ, ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సహజ న్యాయం వంటివి రెండు దేశాలను దగ్గర చేశాయని అన్నారు. జీ-7 సదస్సులో కనెక్టివిటీ, సెక్యూరిటీ, ఆర్థిక భద్రత, ప్రాంతీయ వివాదాలు, వాతావరణ మార్పులు, ఆహార భద్రత, ఆరోగ్య భద్రతతో పాటు సైన్స్ అండ్ టెక్నాలజీపైనా ప్రధానంగా చర్చిస్తారని తెలిపారు.

## మోడీని పలకరించిన బైడెన్

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రస్తుతం జపాన్‌లోని హిరోషిమాలో పర్యటిస్తోన్న సంగతి తెలిసిందే. అక్కడ జరిగే ప్రతిష్ఠాత్మక ఉ-7 దేశాల సదస్సులో మోడీ పాల్గొంటున్నారు. కాగా ఈ సమ్మిట్‌లో భారత్, జపాన్‌లతో పాటు అమెరికా, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, బ్రిటన్, ఆస్ట్రేలియా, బ్రెజిల్, ఇండోనేసియా, దక్షిణ కొరియా, వియత్నాం తదితర దేశాల అధినేతలు ఈ జీ-7 సదస్సుకు హాజరయ్యారు. కాగా జీ-7 సదస్సులో భాగంగా ఒక అరుదైన దృశ్యం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా ప్రధాని మంత్రి మోడీని పలకరించేందుకు స్వయంగా ఆయన ఉన్న వేదిక దగ్గరకు వచ్చారు అమెరికా అధ్యక్షులు బైడెన్. దీనిని గమనించి మోడీ కూడా లేచి బైడెన్‌ను పలకరించారు. ఇద్దరూ ఆత్మీయంగా మాట్లాడుకుంటూ ఆలింగనం చేసుకున్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అలాగే ప్రఖ్యాత జపనీస్ రచయిత, హిందీ, పంజాబీ భాషావేత్త, పద్మశ్రీ డాక్టర్ టోమియో మిజోకామి, ప్రముఖ జపనీస్ చిత్రకారుడు హిరోకో తకయామాతో సమావేశమయ్యారు మోడీ. ప్రొఫెసర్ టోమియో మిజోకామి, హిరోకో తకయామాను కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. అంతకుముందు హిరోషిమా పట్టణంలో జాతిపిత మహాత్మ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు ప్రధానమంత్రి మోడీ. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన మోడీ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించే అవకాశం దొరకడం తన అదృష్టమన్నారు . హిరోషిమా అనే పదం వింటేనే ఇప్పటికీ ప్రపంచం భయపడుతోందన్నారు. తాను జపాన్ ప్రధానికి బహుమతిగా ఇచ్చిన బోధి వృక్షాన్ని హిరోషిమాలో నాటారని తెలిసి హర్షం వ్యక్తం చేశారాయన. ఇక్కడి మహాత్మాగాంధీ విగ్రహం అహింసా సిద్ధాంతాన్ని మరింత ముందుకు తీసుకెళు ్తుందని మోడీ ఆకాంక్షించారు.

### ఉక్రెయిన్ ప్రెసిడెంట్ జెలెన్‌స్కీ ప్రత్యేకంగా భేటీ

ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్నారు. అక్కడ ఉ-7 సమ్మిట్‌కు హాజరయ్యారు. జపాన్ ప్రధాని కిషిద ఆయనకు ఆహ్వానం పలికారు. జపాన్‌తో ద్వైపాక్షిక సంబంధాలపైనే కాకుండా...అంతర్జాతీయ సమస్యల్నీ చర్చిస్తున్నారు. ముఖ్యంగా...పాక్, చైనాతో సరిహద్దు వివాదాలపై కీలక చర్చలు జరుగుతాయని ఇప్పటికే అధికారులు వెల్లడించారు. ఇదే క్రమంలో రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపైనా చర్చ జరగనుంది. ఈ క్రమంలోనే...ప్రధాని మోదీ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ప్రత్యేకంగా భేటీ అవుతారని సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే...రష్యా సైనిక చర్య తరవాత ఇద్దరు నేతలు కలవడం అదే తొలిసారి అవుతుంది. ఇప్పటికే ఇరు దేశాల దౌత్యవేత్తలు ఈ సమావేశంపై సంప్రదింపులు జరిపినట్టు తెలుస్తోంది. అయితే...ఇంకా దీనిపై కన్‌ఫర్మేషన్ రాలేదు. రెండు వర్గాల అధికారులు ఇంకా చర్చ జరుపుతున్నట్టు సమాచారం. అటు ఉక్రెయిన్ అధ్యక్షుడి జెలెన్‌స్కీని కూడా జపాన్ ప్రధాని కిషిద ఉ-7 సదస్సుకి ఆహ్వానించారు. గత నెల ఉక్రెయిన్ డిప్యుటీ విదేశాంగ మంత్రి ఎమైన్ జపరోవా భారత్ పర్యటనకు వచ్చారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైన ఏడాదిన్నర తరవాత ఉక్రెయిన్‌కి చెందిన ఓ లీడర్ భారత్‌కు రావడం అదే తొలిసారి. యుద్ధాన్ని ఆపడంలో సహకరించి "విశ్వగురు" అనిపించుకోవాలని అప్పట్లోనే ఆమె ప్రధానికి విన్నవించారు. ఈ యుద్ధం మొదలైనప్పటి నుంచి రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో తరచూ ఫోన్‌లో మాట్లాడుతూ వచ్చారు ప్రధాని మోదీ. ఉ-20 సదస్సులోనూ ఆయనతో మాట్లాడారు. ఈ విషయంలో భారత్ చాలా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఎటువైపూ నిలబడకుండా "శాంతినే కోరుకుంటున్నాం" అని చెబుతోంది.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం గురించీ ఓ ఇంటర్వ్యూలో ప్రధాని కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం విషయంలో భారత్ స్టాండ్ ఏంటని ప్రశ్నించగా...ఆసక్తికర సమాధానమిచ్చారు. "భారత్ ఎప్పుడూ శాంతి వైపే నిలబడుతుంది" అని తేల్చి చెప్పారు. ఆ రెండు దేశాల యుద్ధం కారణంగా...కొన్ని వస్తువుల ధరలు పెరిగాయని, వారికి అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటని వెల్లడించారు. రష్యా, ఉక్రెయిన్‌తో సమానంగా సంబంధాలు కొనసాగిస్తామని తెలిపారు. మానవతా దృక్పథంతో సాయం కోసం ప్రధాని మోదీని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కి ఇటీవలే లేఖ రాశారు. భారత పర్యటనలో ఉన్న ఉక్రెయిన్ డిప్యూటీ విదేశాంగ మంత్రి ఎమిన్ జపరోవా ఏప్రిల్ 11వ తేదీన విదేశాంగ మంత్రి మీనాక్షి లేఖికి ఈ లేఖ అందజేశారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు తన లేఖలో అదనపు మందులు, వైద్య పరికరాలను పంపడానికి సహాయం చేయాలని భారతదేశాన్ని అభ్యర్థించారు. తమ దేశంలో చదువుతున్న భారతీయ వైద్య విద్యార్థులను పరీక్షలు రాయడానికి అనుమతి ఇస్తున్నట్టు ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి చెప్పారు, ఇది వేల మంది భారతీయ విద్యార్థులకు పెద్ద ఉపశమనం కలిగిస్తుంది. భారత్‌లో జరిగిన ఓ చర్చా కార్యక్రమంలో డిప్యూటీ విదేశాంగ మంత్రి ఎమిన్ జపరోవా మాట్లాడుతూ రష్యాకు అండగా నిలవడమంటే చరిత్రకు రాంగ్ సైడ్‌లో ఉండటమేనని, తమ దేశం భారత్‌తో సన్నిహిత సంబంధాలను కోరుకుంటోందని అన్నారు.

# గ్లోబల్ లీడర్ గా ప్రధాని

(మొదటిపేజీ తరువాయి)

అప్రూవల్ రేటింగ్‌తో ఐదో స్థానంలో ఉన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన ప్రధాని నరేంద్ర మోదీ ఈసారి కూడా పాపులారిటీ పరంగా 22 దేశాల సీనియర్ నేతలను అధిగమించి మొదటి స్థానాన్ని కైవశం చేసుకున్నారు.మార్నింగ్ కన్సల్ట్ అనేది ఒక అమెరికన్ సంస్థ, ఆయా దేశాల్లో ప్రభుత్వాలు నడుపుతన్న నాయకుల ఇమేజ్ పై డేటాను సేకరిస్తుంది. నరేంద్ర మోదీ ప్రధాని అయిన 2014లో ఈ సంస్థను ప్రారంభించారు. ఈ సంస్థ పని ప్రపంచ స్థాయిలో డేటా ఇంటెలిజెన్స్. మార్నింగ్ కన్సల్ట్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ ఆధారిత కంపెనీగా చెబుతారు

# సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని రివ్యూ చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

కొత్త ఆర్డినెన్స్ జారీ చేసింది. నేషనల్ క్యాపిటల్ సివిల్ సర్వీస్ ఆథారిటీ ఏర్పాటు చేయనుంది. అయితే...ఢిల్లీలో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు, నియామకాలపై ఈ అథారిటీకి అధికారం ఉంటుంది. గ్రూప్ ం ఆఫీసర్లను బదిలీ చేసేందుకు వీలవుతుంది. అయితే..సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు ప్రకారం...అధికారుల బదిలీ ప్రభుత్వం అధీనంలోనే ఉంటుంది. అందుకే..దీనిపై రివ్యూ కోరింది కేంద్ర ప్రభుత్వం. ఒకవేళ సుప్రీంకోర్టు కేంద్రానికి అనుకూలంగా తీర్పునిస్తే అప్పుడు సివిల్ సర్వీస్ అథారిటీ ద్వారా తిరిగి అధికారాలు లభిస్తాయి. ఈ అథారిటీకీ సంబంధించిన నిర్ణయాలు అమలు చేయడంలో లెఫ్ట్‌నెంట్ గవర్నర్‌దే కీలక పాత్ర. ఈ కమిటీలో ఢిల్లీ ముఖ్యమంత్రి, చీఫ్ సెక్రటరీ, హోమ్ సెక్రటరీ ఉంటారు. అయినా...లెఫ్ట్‌నెంట్ గవర్నర్ నిర్ణయమే ఫైనల్ అని ఆ ఆర్డినెన్స్‌లో స్పష్టంగా మెన్షన్ చేసింది కేంద్రం. "దేశ రాజధాని ఢిల్లీకి ప్రత్యేక హోదా ఉన్న నేపథ్యంలో స్థానిక, జాతీయ అవసరాలకు అనుగుణంగా పాలనా వ్యవహారాలు సాగాలి. పైగా.. ఢిల్లీ ప్రభుత్వానికి,కేంద్ర ప్రభుత్వానికి మధ్య సమన్వయం ఉంటే ప్రజలకూ మంచి సంకేతాలు వెళ్తాయి. ఢిల్లీ ముఖ్యమంత్రి నేతృత్వంలో ఓ శాశ్వత కమిటీని ఏర్పాటు చేయాలనుకుంటున్నాం. ఉద్యోగుల బదిలీలు, పోస్టింగ్‌లపై లెఫ్ట్‌నెంట్ గవర్నర్‌కి సీఎం సలహాలు ఇవ్వచ్చు"ఢిల్లీ పాలనా వ్యవహారాలపై ఇటీవలే సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. లెఫ్ట్‌నెంట్ గవర్నర్ ప్రభుత్వ అధికారాలకు లోబడి పని చేయాలని తేల్చి చెప్పింది. ఢిల్లీ ప్రభుత్వానికి అధికారాలు లేవన్న గత తీర్పుని ధర్మాసనం తోసి పుచ్చింది. ఎన్నికైన ప్రభుత్వా నికే అధికారాలు ఉండాలని వెల్లడిం చింది. శాసన, కార్యనిర్వాహక అధికారాలు ప్రభుత్వా నికే ఉంటాయని స్పష్టం చేసింది. అయితే.పబ్లిక్ ఆర్డర్, పోలీస్, ల్యాండ్ వ్యవహారాల్లో మాత్రం ప్రభుత్వ అధికారాలకు కట్టుబడి ఉండాలన్న నిబంధన వర్తించదని తెలిపింది. మిగతా అన్ని వ్యవహారాల్లోనూ ఢిల్లీ ప్రభుత్వం చెప్పినట్టే నడుచుకోవాలని లెఫ్ట్‌నెంట్ గవర్నర్‌కు తేల్చి చెప్పింది. చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్‌తో కూడిన ఐదుగురు సభ్యుల ధర్మాసనం దీనిపై విచారణ జరిపింది. అయితే...2019లో కింది కోర్టు కీలక తీర్పునిచ్చింది. ఢిల్లీ ప్రభుత్వానికి అన్ని వ్యవహా రాలపై అధికారాలు ఉండవని తేల్చి చెప్పింది. ఈ కోర్టు తీర్పుని సుప్రీంకోర్టు తోసి పుచ్చింది. ంతీబితిఇశ్రీవ 239ంం ప్రకారం ఢిల్లీ ప్రభుత్వానికి అన్ని అధికారాలు ఉంటాయని తెలి పింది. అయితే...ఈ ఆర్టికల్ పోలీస్, లా అండ్ ఆర్డర్ విషయంలో మాత్రం వర్తించదని వివరిం చింది. నేషనల్ క్యాపిటల్ సివిల్ సర్వీస్ ఆథారిటీ (ఔఅఱఅ)కి సంబంధించి అధికారాలను ఎన్నికైన ప్రభుత్వానికే బదిలీ చేయాలని తెలిపింది.

# హైదరాబాద్‌లో అలియంట్ గ్రూప్

**హైదరాబాద్:**

హైదరాబాద్‌లో మరో అమెరికా సంస్థ ఏర్పాటుకానుంది. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ రంగంలో ప్రత్యేక గుర్తింపు అలియంట్ సంస్థ హైదరాబాద్‌లో కొత్త సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఆ కంపెనీకి చెందిన సీఈవో ధవల్ జాదవ్‌ను హూస్టన్‌లో మంత్రి కేటీఆర్ కలిశారు. కన్సల్టింగ్, ఫైనాన్షి యల్ సర్వీసెస్‌లో పవర్‌హౌజ్‌గా పేరుగాంచిన అలియంట్ గ్రూపు .. హైదరాబాద్ లోని బీఎఫ్ఎస్ఐ రంగాన్ని బలోపేతం చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. హైదరాబాద్ కేంద్రంలో ఆ సంస్థ కొత్తగా 9 వేల మందిని రిక్రూట్ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ట్యాక్స్, అకౌంటింగ్, ఆడిట్ సర్వీస్, ఐటీ టెక్నాలజీకి చెందిన యువతకు ఇదొక సదావ కాశం అవుతుందని మంత్రి తెలిపారు. బీఎఫ్ఎస్ఐ పరిశ్రమకు హైదరాబాద్ నగరం కేంద్ర బిందువుగా మారుతోందని, అలియంట్ సంస్థ తీసుకున్న నిర్ణయం ఆ నగరంపై ఉన్న విశ్వాసాన్ని, నమ్మకాన్ని చూపుతుందని మంత్రి తన ట్వీట్‌లో వెల్లడించారు. హూస్టన్‌లో ఉన్న అలియంట్ గ్రూపు ప్రధాన కార్యాలయానికి వెళ్లిన మంత్రి కేటీఆర్‌కు అక్కడ ఘన స్వాగతం లభించింది. తెలంగాణలో ప్రశ్నపత్రాల లీకేజీతో వాయిదాపడిన టౌన్‌ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల రాతపరీక్ష తేదీలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టూఖూఅ) మే 19న ప్రకటించింది. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం జులై 8న టౌన్‌ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీర్ పరీక్ష; జులై 13, 14 తేదీల్లో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పరీక్షలు నిర్వహించ నున్నారు. పరీక్షకు వారం రోజుల ముందు టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లను అందు బాటులో ఉంచనున్నట్లు కమిషన్ పేర్కొంది.

# వేదిక్ హెరిటేజ్ కారిడార్ ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

యాజమాన్య నిర్వహణ, గణితం, ఆరోగ్య సంరక్షణ, యోగ, ఆహారం తీసుకోవాల్సిన విధానం లాంటి దాదాపు 190 అంశాలను కూలంకషంగా వివరించాయన్నారు. వీటి గురించి నేటి తరం వారికి తెలియజేసే ప్రయత్నం చేయడం సంతోషకరమన్నారు. వీటికి సంబంధించి అంశాలతో వేద విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి రచించిన సం ఫాక్ట్స్ ఆఫ్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్, ఎస్సేన్ ఆన్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్ అనే రెండు పుస్తకాలను ఈవో ఆవిష్కరించారు .వీటిని వేద విశ్వవిద్యాలయం ప్రచురించింది. మిగిలిన అంశాలపై కూడా పుస్తకాలు రచించి అంద ుబాటులోకి తేవాలని ఆయన వేదిక్ యూని వర్సిటీ విసిని కోరారు. విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య రాణి సదాశివ మూర్తి మాట్లాడుతూ, వేదాలు యజ్ఞయాగాలు నిర్వహించడం, గృహాలలో సంస్కారాలు చేసుకోవడానికి మాత్రమే పనికి వస్తాయనేది నేటి తరం అభిప్రాయమని తెలిపారు. పూర్వ కాలంలో సమాజానికి కావలసిన అన్ని రకాల అవసరాలు తీర్చడానికి వేదాలు, శాస్త్రాలు ఎంతగానో ఉపయోగపడినట్లు వివరించారు. ఆధునిక జీవన విధానంలో వేద విజ్ఞానం ఏవిధంగా ఉపయోగపడుతుందో తెలియజేయడానికే వేదిక్ హెరిటేజ్ కారిడార్ ఏర్పాటు చేశామని తెలిపారు. నిర్ణీత సమయం లో ఎవరైనా వచ్చి ఈ చిత్ర ప్రదర్శనను చూసి, విషయాలను తెలుసుకోవచ్చని చెప్పారు. అనంతరం ఈవో మ్యాన్ స్క్రిప్ట్స్ ప్రాజెక్టు మాస ప్రగతిపై సమీక్ష జరిపారు. తిరుపతి, పరిసర ప్రాంతాల్లోని సంస్థలు,వ్యక్తుల వద్ద ఉన్న మ్యాన్ స్క్రిప్ట్స్ ను డిజిటైజ్ చేయడానికి చర్యలు తీసుకుని అవగాహన ఒప్పందాలు చేసుకో వాలని సూచిం చారు. ప్రస్తుతం అందు బాటులో ఉన్న మ్యాన్ స్క్రిప్ట్స్ లను శు భ్రపరచడం, నూనె రాయటం, స్కాన్, డిజిటైజ్ చేసి క్యాటలాగ్స్ రూపొందించి లాకర్లలో భద్ర పరచే పని సంతృప్తి కరంగా సాగుతోందన్నారు . టీటీడీ, సనాతన జీవన ట్రస్ట్ సంయుక్తంగా చేస్తున్న ఈ కార్యక్రమాన్ని మరింతగా సమాజానికి చేరువ చేసేలా పని చేయాలని చెప్పారు. జేఈవో సదాభార్గవి, సనాతన జీవన ట్రస్ట్ అధ్యక్ష్యులు శశిధర్, మ్యాన్ స్క్రిప్ట్స్ ప్రాజెక్టు డిప్యూటీ ఈవో విజయలక్ష్మి, విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రాధేశ్యాం సమీక్షలో పాల్గొన్నారు.

# కొలువు దీరిన కర్ణాటక ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

నేత అఖిలేష్ యాదవ్ కనిపించలేదు. సిద్దరామయ్య, డీకేతో పాటు 8 మంది ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేశారు. మే 13న వెలువడిన ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ 135 స్థానాలు గెలుచుకుని స్పష్టమైన మెజారిటీ సాధించింది. మరుసటి రోజు ఆదివారం (మే 14) సాయంత్రం కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ (సీఎల్పీ) సమావేశమై నాయకుడిని ఎన్నుకోవడానికి బదులు ఓ తీర్మానం చేసి అధినాయకత్వానికి పంపింది. ఏకవాక్య తీర్మానం చేసి శాసనసభాపక్ష నేతను ఎన్నుకునే హక్కును కాంగ్రెస్ అధ్యక్షుడికి అప్పగించారు.నంబర్ వన్ పొజిషన్‌లో ఉండాలనుకున్న డీకే శివకుమార్..నంబర్ 2కి పరిమితమయ్యారు. దీనిపై ఆయన అసహనంగా ఉన్నారంటూ పుకార్లు వినిపించాయి. సిద్దరామయ్య, శివకుమార్ మధ్య విభేదాలున్నాయనీ కొందరు ప్రచారం చేశారు. అయితే...అధిష్ఠానం నిర్ణయానికి తాను కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు డీకే. ఓ ఛానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశారు. కోర్టులో జడ్జ్ తీర్పుని గౌరవించినట్టే.. హైకమాండ్ డిసిషన్‌ని గౌరవిస్తున్నానని వెల్లడించారు. సోనియా గాంధీతో భేటీ అవ్వనంత వరకూ వెనక్కి తగ్గని శివకుమార్..ఆ తరవాత మనసు మార్చుకున్నారు. పార్టీ అవసరం మేరకు త్యాగం చేయక తప్పలేదని స్పష్టం చేశారు. "నిర్ణయం తీసుకునే అధికారాన్ని అధిష్ఠానానికే కట్టబెట్టినప్పుడు ఆ తీర్పు ఎలా ఉన్నా గౌరవించాలి. కోర్టులో చాలా మంది తమ వాదనలు వినిపిస్తుండొచ్చు. కానీ...అల్టిమేట్‌గా జడ్జ్ చెప్పిన తీర్పుకి కట్టుబడి ఉండాలి. మా విషయంలోనూ 135 ఎమ్మెల్యేలూ ఒకేమాటపై నిలబడ్డారు. హైకమాండ్‌కే నిర్ణయాన్ని వదిలేశారు"

### 5 హామీలు ఇవే:

1) గృహ జ్యోతి: 200 యూనిట్ల వరకు ప్రతీ ఇంటికి ఉచిత విద్యుత్
2) గృహ లక్ష్మి: ప్రతీ కుటుంబంలోని మహిళకు నెలకు రూ. 2000 ఆర్థిక సాయం
3) అన్న భాగ్య: బీపీఎల్ కుటుంబంలోని ప్రతీ సభ్యుడికి 10 కిలోల బియ్యం
4) యువనిధి: 18-25 ఏళ్ల నిరుద్యోగ గ్యాడ్యుమేట్ యువతకు ప్రతీ నెల రూ.3000, నిరుద్యోగ డిప్లొమా యువతకు రూ.1500. రెండేళ్ల పాటు ఇలా ఆర్థికసాయం ఇవ్వనున్నారు.
5) శక్తి: పబ్లిక్ రవాణా వ్యవస్థలో మహిళలకు ఉచిత ప్రయాణం.

## అసలు కథ మొదలైంది

కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరింది. ఇక్కడితోనే కథ అయిపోలేదు. అసలు సవాళ్లన్నీ ఇప్పటి నుంచే మొదలవుతాయి. ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడంతో పాటు..అంతర్గత విభేదాలు లేకుండా చూసుకోవడం హైకమాండ్‌కి పెద్ద టాస్క్. రాజస్థాన్‌లో ఇప్పటికే గహ్లోట్, పైలట్ మధ్య ఏ స్థాయిలో వార్ జరుగుతోందో దేశమంతా గమనిస్తూనే ఉంది. "కాంగ్రెస్‌లో ఎప్పుడూ ఇంతే. ఇంటి పోరుతోనే అలా అయిపోయింది" అనే విమర్శల్నీ ఎదుర్కొంటోంది ఆ పార్టీ. ఇలాంటి సమయంలో బూస్ట్ ఇచ్చిన కర్ణాటక విక్టరీని చాలా జాగ్రత్తగా వినియోగించుకోవాల్సి ఉంటుంది. ఇప్పుడున్న ఉత్సాహంతో ముందుకు సాగుతూనే.. .తప్పటడుగులు వేయకుండా చూసుకోవాలి. ప్రస్తుతం కర్ణాటక విషయంలో కేబినెట్ విస్తరణ చాలా కీలకంగా మారింది. ఆశావహులందరూ ఢిల్లీలో కాంగ్రెస్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. "ఒక్క ఛాన్స్" అని రిక్వెస్ట్ చేస్తున్నారు. ఇంకొందరు డిమాండ్ చేస్తున్నారు. కానీ...క్యాస్ట్ ఈక్వేషన్స్‌ని బ్యాలెన్స్ చేస్తూ కేబినెట్‌ని ఏర్పాటు చేయడం అంటే మామూలు విషయం కాదు. ఏ మాత్రం క్లారిటీ మిస్ అయినా...కథంతా మళ్లీ మొదటికే వస్తుంది. కర్ణాటకలో ప్రభుత్వం కూలితే మాత్రం..ఇక కాంగ్రెస్‌పై ప్రజలు ఉన్న నమ్మకం కూడా పోగొట్టుకునే ప్రమాదముంది. అందుకే...కేబినెట్ విస్తరణ కత్తిమీద సాములా మారింది. ఎవరికి ఏ మంత్రిత్వ శాఖ ఇవ్వాలో స్పష్టంగా హైకమాండ్ చెప్పగలిగితేనే అలకలు, జంపింగ్‌లు ఉండవు. లేదంటే మాత్రం కాంగ్రెస్‌కి మరో తలనొప్పి పట్టుకోక తప్పదు. వాళ్లు ఎన్నుకునే మంత్రులు సరిగ్గా పని చేయకపోయినా...హామీలు నెరవేర్చడంలో విఫలమైనా పెద్ద దెబ్బ తప్పదు. అందుకే..ఈ హామీలు నెరవేర్చే విషయంలో ఇంకాస్త క్లారిటీ అవసరం. ఓల్డ్ మైసూర్, కల్యాణ కర్ణాటక, సెంట్రల్ కర్ణాటక..ఈ ప్రాంతాల్లో గెలిచిన ఎమ్మెల్యేలు మంత్రి పదవుల కోసం ఆశగా చూస్తున్నారు. అటు కోస్టల్ కర్ణాటకలోని ఎమ్మెల్యేలూ అంతే ఆశలు పెట్టుకున్నారు. ఈ అన్ని చోట్లా కాంగ్రెస్‌కి ఎక్కువ సీట్లు వచ్చాయి. అందుకే...వీటన్నింటినీ బ్యాలెన్స్ చేస్తూ మంత్రి పదవులు ఇవ్వడం మరో టఫ్ టాస్క్. అందులోనూ త్వరలోనే లోక్‌సభ ఎన్నికలు రానున్నాయి. అందుకే..మరింత జాగ్రత్తగా ఉండాలి. లింగాయత్, వక్కళిగలకు సమన్యాయం చేస్తూ ఆ వర్గాలకు చెందిన వారికి ప్రియారిటీ ఇవ్వడం మరో సవాలు. మైనార్టీలతో పాటు షెడ్యూల్ తెగల ఓట్లనూ రాబట్టుకుంది కాంగ్రెస్. అలాంటప్పుడు ఆ వర్గాలకు చెందిన నేతలకూ వరమివ్వాల్సిందే. ఇదే సమయంలో కొత్త వారికీ అవకాశమివ్వాలి. ఇక మహిళలకూ సరైన స్థాయి పదవి ఇవ్వాలన్న డిమాండ్ వినిపిస్తూనే ఉంది. ఇక ఎమ్మెల్యేలందరూ ఎలాంటి అసంతృప్తికి లోనుకాకుండా వాళ్లకు ప్రియారిటీ ఇవ్వాల్సి ఉంటుంది. గతంలో ఇదే తప్పు చేసింది కాంగ్రెస్. కొందరు ఎమ్మెల్యేలు కంప్లెయింట్ చేసినా పట్టించుకోలేదు. ఫలితంగా..వాళ్లు రిజైన్ చేసి ప్రభుత్వం కూలిపోయేలా చేశారు. ఇప్పుడీ యూనిటీని కాపాడుకోవటం ఇంకా ముఖ్యం. ఎవరికి ఏ పోర్ట్‌ఫోలియో ఇస్తున్నారనే దాన్ని బట్టే హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ సక్సెస్ అవుతుందా లేదా అన్నది తెలుస్తుంది.

# ఎమ్మెల్యే నుంచి పార్టీని కాపాడండి..

**శ్రీకాకుళం:**

అధికార వైసీపీలో అసమ్మతి మంటలు భగ్గుమంటున్నాయి. ఎమ్మెల్యే రెడ్డి శాంతిని వ్యతిరేకిస్తు ఓ వర్గం రోడ్డెక్కడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఆమెకు వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ కేటాయించవద్దని బహిరంగంగా అల్టిమేటమ్ ఇవ్వడం చర్చనీయాంశంగా మారుతుంది. కాగా రెడ్డి శాంతి కుటుంబానికి తొలి నుంచి ఆ పార్టీ అధినేత సీఎం జగన్మోహన్ రెడ్డితో స్నేహసంబంధాలున్నాయి. రెడ్డి శాంతి వైసీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్ పాలవలస రాజశేఖర్ కుమార్తెగా జిల్లా వాసులకు పరిచయం. అంతకు ముందు రెడ్డి శాంతి భర్త నాగభూషణంతో జగన్ పార్టీ స్థాపించినప్పటి నుంచే సత్సంబంధాలున్నాయి. 2014లో శ్రీకాకుళం ఎంపీ టిక్కెట్ కేటాయించిన రోజే అందరికీ తెలిసింది. ఆ ఎన్నికల్లో ఓటమి పాలైన అనంతరం ఆమె పార్టీకి జిల్లా అధ్యక్షురాలు వంటి కీలక బాధ్యతలు తీసుకున్నారు. ఆమె సామాజిక వర్గం అధికంగా ఉన్న పాతపట్నం సెగ్మెంటు నుంచి 2019 ఎన్నికలో బరిలో దిగి విజయం సాధించారు. తొలి రెండేళ్లు ఆమె కేడర్ కు అందుబాటులో ఉండడం లేదని టాక్ నడిచింది. ఆమె భర్త నాగభూషణ్ అనారోగ్యంతో మరణించారు. తదుపరి రెడ్డి శాంతి పాతపట్నం సెగ్మెంటులో ఎక్కువగా ఉండడానికి ప్రయత్నం చేశారు. కరోనా సమయంలో జిల్లాలో మిగిలిన ఎమ్మెల్యేల కంటే పర్యటించారు. తరువాత గడప గడపకు కూడా ప్రజలలో కనిపిస్తున్నారు. అయినా సొంతింటిలో ఉన్న వర్గ పోరు రోజు రోజుకు రాజుకుంటుందే తప్ప చల్లారే పరిస్థితి కానరావడంలేదు. స్థానిక సంస్థల ఎన్నికలప్పటి నుంచి రాజుకున్న వర్గపోరు చాపకిందలా నీరులా సాగింది. రెడ్డి శాంతి కుమారుడు శ్రావణ్ హిరమండలం జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసి టీడీపీ అభ్యర్థి చేతిలో ఓటమి పాలయ్యారు. జగన్మోహన్ రెడ్డి, పార్టీ క్రేజ్ ఏవీ కూడా ఆ ఎన్నికల్లో పనిచేయలేదు. అప్పటి నుంచే పార్టీకి బీటలు వారినా ఎమ్మెల్యేగా రెడ్డి శాంతి చక్కదిద్దుకోకపోగా ఆ పార్టీ జిల్లా నాయకత్వం కూడా సరిదిద్దలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కొత్తూరు, పాతపట్నం, హిరమండలం, మెళియాపుట్టి మండలాల్లో ఆమె బీ ఫారం జారీ చేయడానికే పరిమితమయ్యారు తప్ప ఆమె నిర్ణయించిన మేరకు కొందరిని ఎంపీపీ, వైఎస్ ఎంపీపీలు కూడ పీఠంపై కూర్చోబెట్టలేని పరిస్థితి ఏర్పడింది. అనంతరం కూడ ఆ సెగ్మెంటులో పోటాపోటీగా అధికార పార్టీలో నెలకుంటున్న కుమ్ములాటలకు చెక్ పడలేదు. ఓ వైపు నాన్ లోకల్ అంటు రెడ్డి శాంతిపై ముద్రపడగా, మరో వైపు తాజాగా సొంత పార్టీ శ్రేణులపై కేసులు పెడుతున్నారంటు ఏకంగా కొత్తూరు మండలంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం వైసీపీలో పెద్ద దుమారం రేపుతుంది. అధికార పార్టీకి చెందిన వ్యక్తి సోషల్ మీడియాలో చేసిన పోస్టుపై ఎమ్మెల్యే అనుచర వర్గం కొత్తూరు పోలీసు స్టేషన్లో ఇటీవల కేసు పెట్టారు. ఇది పెద్ద దుమారం రేపింది. ఇప్పటి వరకు ఎమ్మెల్యే రెడ్డి శాంతిపై వ్యతిరేకంగా పనిచేస్తున్న వర్గం నేరుగా రోడ్డెక్కి తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమైంది. బుధవారం కొత్తూరు మండలకేంద్రంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతికి వ్యతిరేకంగా అక్కడ వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీప్రసాద్ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. జగన్ ముద్దు, రెడ్డి శాంతి వద్దు అంటు ఈ వివాదం వైసీపీలోనే కాకుండా జిల్లాలోనే సంచలనం రేకెత్తిస్తోంది. సొంతపార్టీలోని నేతలు, కార్యకర్తల మధ్య వర్గపోరు ముదిరి పార్టీ శ్రేణుల అసంతృప్తి సెగరాజుకుంది. నియోజకవర్గంలో ఎమ్మెల్యే తీరుపై అసంతృప్తితో ఉన్న ఎంపీపీ, ఎంపీటీసీలను, సర్పంచ్లను, వార్డు మెంబర్లను, జడ్పీటీసీలను, పార్టీ సీనియర్ నాయకులను కొత్తూరు వైస్ ఎంపీపీ తులసీవరప్రసాద్ ఏకతాటిపైకి తీసుకు రావడంలో విజయం సాధించారు. ఇటీవలే కర్లేమ్మ గ్రామ పంచాయతీ నేతాజీ నగర్ కాలనీలో,ఎమ్మెల్యే రెడ్డి శాంతి గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటించగా స్థానిక నేతలు రాలేదు. కొత్తూరు, పాతపట్నం, మెళియాపుట్టి, హిరమండలం, ఎల్ఎన్ పేట మండలాల నుంచి ఆమెకు వ్యతిరేకంగా ఓ వర్గం నినాదాలు చేస్తు కొత్తూరు వెళ్లి ర్యాలీలో పాల్గోనడం రెడ్డి శాంతి అనుచరులకు అసలు మింగుడపడడంలేదు. అదే పార్టీలో ఉంటు ఎమ్మెల్యేపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైన జిల్లా పార్టీ కనీసం స్పందించకపోవడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికలకు మరో ఏడాదే సమయం ఉండడంతో ఈ తరుణంలో ఈ గ్రూపుల గోల పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. సొంతపార్టీ నేతలపైనే అక్రమ కేసులు బనాయించడపై అసమ్మతి వర్గం మండిపడుతుంది. రెడ్డి శాంతి వ్యతిరేక వర్గానికి చెందిన వైసీపీ నాయకులు నల్లబ్యాడ్జీలతో ర్యాలీలో పాల్గొనడం అధికారపార్టీలో కలకలం నెలకొంది.

# కుప్పం..ఆపరేషన్ గజ సక్సెస్

**తిరుపతి :**

తమిళనాడులోని కృష్ణగిరిలో రెండు వారాల క్రితం, కుప్పంలో గత వారం రోజులుగా బీభత్సం సృష్టించిన రెండు ఏనుగులను తమిళనాడు అటవీశాఖ సిబ్బంది బంధించారు. తిరుపత్తూరు సమీపంలోని ఏలగిరి హిల్స్‌లో ఏనుగుల ఆచూకీ లభించడంతో గన్ సాయంతో మత్తు ఇంజెక్షన్ ఇచ్చి రెండింటిని బంధించారు. తిరుపత్తూరు రూరల్ పరిధిలో రాకపోకలపై ఆంక్షలు విధించి ఏనుగులను అదుపులోకి తీసుకున్నారు తమిళనాడు అటవీశాఖ సిబ్బంది. ఆ తర్వాత.. రెండు ఏనుగులను విడదీసి తమిళనాడులోని హోసూరు రిజర్వ్ ఫారెస్ట్‌లో వేర్వేరు ప్రాంతాల్లో వదిలేశారు అటవీశాఖ సిబ్బంది. ఇక.. ఈ రెండు ఏనుగులు.. గత 15 రోజుల్లో తమిళనాడులో ఐదుగురిని, ఏపీలో ఇద్దరిని బలి తీసుకున్నాయి. ఈ నెల 6న కుప్పం మండలం మల్లానురు వద్ద ఉషా, శివలింగం అనే ఇద్దరిపై దాడి చేసి చంపాయి. కొద్ది నెలల క్రితం ఒడిశా నుంచి వచ్చిన ఆరు ఏనుగుల గుంపు కొంత కాలంగా చిత్తూరు జిల్లాలోని పలు ప్రాంతాల్లో సంచరిస్తోంది. అయితే.. ఆ గుంపులోని నాలుగు ఏనుగులు కొద్ది రోజుల క్రితం కరెంట్ షాక్‌తో మృతి చెందగా.. మిగిలిన రెండు ఏనుగులు కుప్పంలోని తువ్వ కొండ వైపు వెళ్లిపోయాయి. దాంతో.. అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు.. 10 రోజుల నుంచి ఎనిమల్ ట్రాకర్స్ ద్వారా ఏనుగులను బంధించేందుకు డ్రైవ్ నిర్వహిస్తున్నారు. రెండు ఏనుగులు తిరుపత్తూరు సమీపంలోని పొలాల్లో ఉన్నాయన్న సమాచారంతో.. ప్రత్యేక బృందాలతో కలసి మత్తు మందు ఇచ్చి ఎట్టకేలకు బంధించారు. వారం రోజులుగా కంటి మీద కునుకు లేకుండా చేసిన రెండు ఏనుగులను బంధించడంతో కుప్పం వాసులు ఊపిరి పీల్చుకున్నారు.

# తిరుమలకు పోటెత్తున్న భక్తులు

**తిరుమల :**

కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు నిత్యం కోట్లమంది తిరుమలకు వెళ్తుంటారు. శ్రీనివాసుడికి భక్తితో ముడుపులు, కానుకలు చెల్లిస్తారు. కోరిన కోరికలు తీర్చే ఆ వైకుంఠ వాసుడిని దర్శించుకుని జన్మ ధన్యమైందని భావిస్తారు. ప్రతిరోజు తిరుమలలోని ఆ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడుతూనే ఉంటుంది. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం రికార్డుస్థాయిలో 81,833 మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రస్తుతం వేసవి సెలవులు, విద్యార్థులకు పరీక్ష ఫలితాల విడుదల నేపథ్యంలో భారీగా తిరుమలకు వస్తున్నారు. ఈ క్రమంలో చాలా రోజుల నుంచి తిరుమల కొండ కిటకిటలాడుతోంది. భక్తుల రద్దీ దృష్ట్యా శుక్రవారం ఆలయంలో స్వామివారి పూజా కైంకర్యాల నిర్వహణ పర్యవేక్షణకు ప్రత్యేకంగా అధికారుల బృందాన్ని ఈవో ధర్మారెడ్డి ఏర్పాటు చేశారు. దీంతో స్వామివారి అభిషేక సేవ పూర్తి అయ్యే సరికి గంటన్నర సమయం ఆదా అయింది. ఈ గంటన్నర సమయాన్ని భక్తుల సర్వదర్శనం కోసం టీటీడీ కేటాయించింది. దీనితో ఎన్నడూ లేని విధంగా శుక్రవారం రోజున శ్రీవారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 80 వేలు దాటింది. వేసవిలో భక్తుల తాకిడిని దృష్టిలో ఉంచుకుని గురువారం తిరుప్పావడ సేవను కూడా ఏకాంతంగా నిర్వహించాలని టీటీడి నిర్ణయించింది. ఇదిలా ఉండగా వారి దర్శనం కోసం 29 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. టోకెన్ లేని భక్తుల సర్వదర్శనానికి 18 గంటల సమయం పడుతోంది. శుక్రవారం శ్రీవారిని 81,833 మంది భక్తులు దర్శించుకున్నారు. 33,860 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.31 కోట్లు వచ్చింది.

# పత్తిపాటి స్థానంలో కొత్తవారికి అవకాశం

**గుంటూరు :**



ఆంధ్రప్రదేశ్ లో సాధారణ ఎన్నికలకు మరో ఏడాది సమయం ఉండగానే టిడిపి అధినేత చంద్రబాబు అభ్యర్థుల ఎంపికలో వేగం పెంచేశారు. చంద్రబాబు గతానికి భిన్నంగా అభ్యర్థుల విషయంలో ఇప్పటినుంచే క్లారిటీ ఇచ్చేస్తున్నారు. మామూలుగా చంద్రబాబు నామినేషన్లు పూర్తవుతున్నా చాలా నియోజకవర్గాలలో అభ్యర్థుల విషయాన్ని తేల్చకుండా నానుస్తూ వస్తూ ఉంటారు. ఇది గత ఎన్నికలలో చాలా నియోజకవర్గాలలో మైనస్ అయింది. దీంతో ఆ పొరపాట్లు ఈసారి పునరావృతం కాకుండా ముందు నుంచే నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తూ అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు. కీలకమైన ఉమ్మడి గుంటూరు జిల్లాలోని చిలకలూరిపేట అసెంబ్లీ అభ్యర్థి నియోజకవర్గ అభ్యర్థి విషయంలో చంద్రబాబు కొత్త నిర్ణయం తీసుకోనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ఈ మ్యాటర్ జిల్లాతో పాటు రాష్ట్ర రాజకీయాల్లోనూ బాగా హైలైట్ అవుతుంది. చిలకలూరిపేట టిడిపి పేరు చెప్తే ముందుగా వినిపించే పేరు మాజీ మంత్రి ప్రతిపాటి పుల్లారావు. 1999 నుంచి వరుసగా ఐదు సార్లు అక్కడ ఆయనే పోటీ చేస్తూ వస్తున్నారు. రెండుసార్లు ఓడిన పుల్లారావు.. మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఐదేళ్ల పాటు మంత్రిగా ఉన్నా... గత టిడిపి ప్రభుత్వంలో ఐదేళ్లపాటు మంత్రిగానూ ఉన్నారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్న 10 ఏళ్లలో ఆయన ఉమ్మడి గుంటూరు జిల్లా టిడిపి అధ్యక్షుడుగాను పని చేశారు. అయితే గత ఎన్నికలలో తన శిష్యురాలు విడదల రజనీ చేతిలో ఓడిపోవడం ఆయన రాజకీయ జీవితానికే ఘోర అవమానం. ఎన్నికలలో ఓడిపోయినప్పటి నుంచి పుల్లారావు మూడేళ్లకు పైగా నియోజకవర్గానికి పూర్తి దూరంగా ఉంటూ వచ్చారు. పుల్లారావు భార్య జోక్యంపై కూడా అప్పట్లో విమర్శలు వెల్లువెత్తాయి. మంత్రిగా ఉన్న సమయంలో అనేకమంది వద్ద ముడుపులు తీసుకున్నారన్న ఆరోపణలు వినిపించాయి. అసలు పార్టీ కేడర్‌ను కూడా పట్టించుకోలేదు. నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలు కూడా లేవు. ఇక మున్సిపల్ ఎన్నికలను కూడా పుల్లారావు ఏ మాత్రం సీరియస్ గా తీసుకోలేదు. నియోజకవర్గంలో వైసిపి పాలనలో ఎన్నో అరాచకాలు, అవినీతి జరుగుతుందని స్థానిక నేతలు గగ్గోలు పెట్టినా పుల్లారావు మాత్రం హైదరాబాద్ నుంచి రాలేదు. మనం స్థానిక ఎమ్మెల్యే పై పోరాటం చేయాలని నియోజకవర్గ స్థాయి నాయకులు పుల్లారావుకు ఫోన్లు చేసినా కూడా అటువైపు నుంచి స్పందన లేదు. చివరకు ఒకానొక దశలో పుల్లారావు రజనీతో మిలాఖత్ అయిపోయారన్న పుకార్లు కూడా నియోజకవర్గంలో వినిపించాయి. అయితే ఇప్పుడు కొత్తగా భాష్యం ప్రవీణ్ పేరు ఇక్కడ టీడీపీ అభ్యర్థిగా ప్రముఖంగా వినిపిస్తోంది. అలాగే నందమూరి ఆడపడుచు సుహాసిని పేరు వినిపిస్తున్నా... భాష్యం ప్రవీణ్ అక్కడ కార్యక్రమాలు చేస్తూ దూసుకుపోతున్నారు. ప్రవీణ్ గత కొంత కాలంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో పార్టీ తరపున కార్యక్రమాలు స్పీడప్ చేస్తున్నారు. తాజాగా చిలకలూరిపేటలో ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ భారీఎత్తున చేపట్టారు. ప్రత్యేకంగా కార్యక్రమాలు... అయితే పుల్లారావు పైకి ఫిర్యాదు చేయడంతో చంద్రబాబు సూచనల మేరకు అచ్చెన్న పుల్లారావు, ప్రణ్‌తో కాన్ఫన్స్ కాల్లో మాట్లాడినట్టు కూడా సమాచారం. ప్రవీణ్ మాత్రం తనకు ఎలాంటి దురుద్దేశం లేదని.. కేవలం పార్టీ తరపున జిల్లాలో చేస్తోన్న కార్యక్రమాల నేపథ్యంలోనే చిలకలూరిపేటలో కూడా ఈ రంజాన్ తోఫా కార్యక్రమం అమలు చేస్తున్నట్టు చెప్పాడట. అయితే పుల్లారావు ఈ సారికి కాకుండా మరోసారి కార్యక్రమం చేసుకోవాలని చెప్పగా.. ప్రవీణ్ ఇప్పటికే తాను భారీగా తోఫాలు రెడీ చేసుకున్నానని చెప్పడంతో పుల్లారావు మధ్యలోనే కాల్ కట్ చేసినట్టుగా కూడా తెలియవచ్చింది. నరసరావుపేట లోక్ సభకు.... ఇక చంద్రబాబు కూడా ఆఫ్ ద రికార్డుగా పుల్లారావును ఉద్దేశించి ఈయన నాలుగేళ్లుగా హైదరాబాద్‌లో కూర్చొన్నాడు.. ఇప్పుడు ప్రవీణ్ ఏదో కార్యక్రమం చేసుకుంటే దానికి ఇన్ని అడ్డంకులా అని అసహనం వ్యక్తం చేసినట్టు భోగట్టా ? ఏదేమైనా నియోజకవర్గంలో చాలా మంది యంగ్ కేడర్ అయితే భాష్యం ప్రవీణ్ నాయకత్వాన్ని ఇష్టపడుతున్నారు. ప్రవీణ్ కొత్త ఫేస్ కావడంతో పాటు అందరికి అందుబాటులో ఉంటాడన్న పేరుంది. అందుకే చిలకలూరిపేట సీటు రేసులో భాష్యం ప్రవీణ్ పేరు గట్టిగా చర్చల్లోకి వస్తోంది. ఇక చంద్రబాబు కూడా పుల్లారావు సీనియార్టీకి తగినట్టుగా ఆయనను నరసారావుపేట లోక్‌సభ నుంచి బరిలోకి దింపి భాష్యం ప్రవీణ్‌ను చిలకలూరిపేట అసెంబ్లీ బరిలోకి దింపే ఆలోచన చేస్తున్నట్టే కనపడుతోంది. మరి చివర్లో ఈ ఈక్వేషన్లు ఎలా ? మారతాయో ? అన్నది చూడాల్సి ఉంటుంది.

# బీఆర్ఎస్ లో కొండెంగలు, చీడపురుగులు

## ఎమ్మెల్యే ముత్తిరెడ్డి సంచలన వ్యాఖ్యలు

**జనగామ**

జనగామ జిల్లా తరిగొప్పుల మండల కేంద్రంలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశంలో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఆసక్తికర కామెంట్స్ చేశారు. పార్టీలో అక్కడక్కడ కొన్ని కొండెంగలు, చీడపురుగులు ఉన్నాయని వాటి కాళ్లు చేతులు పార్టీ విరిచేస్తానని సీఎం చెప్పారని అన్నారు. సాక్షాత్తు సీఎం కేసీఆర్ ఏ ముత్తిరెడ్డి పనితీరు బాగుందంటూ ప్రశంసించారని, బాగా పని చేసుకొమ్మని దీవించారని అన్నారు. ఫామ్ హౌస్ లో కూర్చొని రాజకీయం చేస్తెనో, తెల్ల బట్టలు వేసి మందు తాగితేనో ప్రజాక్షేత్రంలో నడవదుని, ప్రజల మధ్యలో తిరిగి ప్రజల పక్షాన నిలబడినవాళ్ళనే ప్రజలు ఆదరిస్తారని అన్నారు. జనగామ లో కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని భూస్థాపితం చేసి టిఆర్ఎస్ పార్టీని మళ్ళీ నిలబెట్టి 34 వేల మెజారిటీతో గెలిపించుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ ఒళ్ళో వేశామని,నీచమైన రండ రాజకీయాలు చేసిన వారిని ముఖ్యమంత్రి కేసీఆర్ సపోర్ట్ చేయరని అన్నారు. ముత్తిరెడ్డి ప్రజా క్షేత్రంలోనే ఉంటాడు, ప్రజల మధ్యనే ఉంటారని ముఖ్యమంత్రి కేసీఆర్ దగ్గర రిపోర్ట్ ఉందని అన్నారు. మంత్రులందరి ముందే యాదన్న నీకు ప్రజాక్షేత్రంలో బ్రహ్మాండంగా ఉందని ,మరింత మెరుగుపరచుకోమని, ఎక్కడో ఉన్న నియోజకవర్గాన్ని ఈ స్థాయికి తీసుకొచ్చు కున్నాం, ముందుకుపో అని స్వయంగా సీఎం కేసీఆర్ అన్నారని చెప్పారు. పార్టీలో అక్కడక్కడ మోపైన కోతులు, కొండెంగల మెడలను వంచేస్తాయని సీఎం కెసిఆర్ అన్నారని,ఎమ్మెల్యేను కాదని ఎవరు ఏమి చేయడానికి లేదని సీఎం కేసీఆర్ చెప్పారని అన్నారు.

# చనిపోతున్నకోళ్లు... కొండెక్కిన చికెన్

**హైదరాబాద్ :**



వాతావరణ పరిస్థితుల్లో మార్పుల వల్ల చికెన్ ధరలు ఆకాశాన్నంటున్నాయి. ఇటీవల రాష్ట్రంలో భారీ వర్షాలు పడగా.. గత వారం రోజులుగా ఎండలు భారీగా పెరిగాయి. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని జిల్లాలో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయి. దాదాపు 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు చేరుకుంటున్నాయి. వాతావరణంలో వచ్చే హెచ్చుతగ్గుల వల్ల కోళ్లు మృత్యువాత పడుతుండటంతో.. దీని ప్రభావం చికెన్ ధరలపై పడుతుందికేవలం నెల రోజుల వ్యవధిలోనే చికెన్ ధరలు బాగా పెరిగాయి. ఏప్రిల్ 1న కేజీ చికెన్ ధర రూ. 154 ఉండగా.. ఇప్పుడు రూ. 200కిపైగా చేరుకుంది. శుక్రవారం మార్కెట్‌లో స్కిన్‌తో కూడిన చికెన్ ధర కేజీ రూ. 213 ఉంది. ఇక స్కిన్‌లెస్ చికెన్ ధర నెల క్రితం కేజీ రూ. 175 ఉండగా.. ఇప్పుడు రూ. 243కు చేరుకుంది. ఏప్రిల్ 1న రూ. 84గా ఉన్న ఫామ్ చికెన్.. గురువారం నాటికి రూ. 125కు పెరిగింది. స్కిన్‌తో కూడిన చికెన్ ధర ఏప్రిల్ 1న రూ. 154, ఏప్రిల్ 15న రూ. 175, మే 1న రూ. 186 ఉండగా.. మే 18 నాటికి రూ. 213కి పెరిగింది. ఇక స్కిన్‌లెన్ చికెన్ కేజీ ధర ఏప్రిల్ 1న రూ. 175, ఏప్రిల్ 15న రూ. 200, మే 1న రూ. 211, మే 18న రూ. 243గా ఉంది. ఫామ్ చికెన్ ధర ఏప్రిల్ 1న రూ. 84, ఏప్రిల్ 15న రూ. 95, మే1వ తేదీన రూ. 106 ఉండగా.. మే 18వ తేదీకి రూ. 124కి చేరుకుంది. వాతావరణంలో ఆకస్మిక మార్పుల వల్ల కోడిపిల్లల్లో 40 నుంచి 60 శాతం మరణాలు జరుగుతున్నాయని, చికెన్ ధరలు పెరగడానికి ఇదే కారణమని మార్కెట్ వర్గాలు అంటున్నాయి. కోళ్ల ఫీడ్, రవాణా ఖర్చులు కూడా భారీగా పెరిగాయని, ధరలు పెరగడానికి అది కూడా ఒక కారణమని చెబుతున్నాయి. ప్రతి ఏడాది కూడా వేసవిలో చికెన్ ధరలు పెరుగుతూ ఉంటాయి. ఇప్పుడు కూడా అదే కంటిన్యూ అవుతుందని అంటున్నారు. చికెన్ ధరలు క్రమక్రమంగా పెరుగుతుండటం నాన్ వెజ్ ప్రియులకు మింగుడుపడటం లేదు. ఆదివారం వచ్చిందంటే చాలు.. చికెన్ షాపుల ముందు నాన్‌వెజ్ ప్రియులు క్యూ కడతారు. మిగతా రోజుల్లో కూడా నాన్ వెజ్ విక్రయాలు భారీగా జరుగుతూ ఉంటాయి. ఇప్పుడు చికెన్ ధరలు భారీగా పెరగడంతో కొంతమంది తక్కువ మొత్తంలో కొనుగోలు చేస్తోన్నారు. రేట్లు భారీగా ఉండటంతో కొంతమంది సామాన్యులు కొనుగోలు చేసేందుకు కూడా వెనకడుగు వేస్తోన్నారు.

# ప్రతీకారం మొదలెడితే ఊహకు కూడా అందదు

## నెల్లూరు డిప్యూటీ మేయర్

**నెల్లూరు:**



నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ అనుచరుడు, వైకాపా విద్యార్థి నేత హాజీపై శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం హాజీ నెల్లూరులోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న హాజీని శనివారం రూప్కుమార్ యాదవ్ పరామర్శించారు. తన అనుచరుడిపై జరిగిన దాడిపై రూప్ కుమార్ యాదవ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రూప్కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. "వైకాపా ఆవిర్భావం నుంచి హాజీ పార్టీలో ఉన్నారు. హాజీపై కత్తులతో హత్యాయత్నం చేశారు. కేవలం నాతో ఉన్నాడనే కక్షతోనే దాడి జరిగింది. బాధితుడు చెబుతున్నట్టు ఈ దాడి వెనుక స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ ఉన్నారు. ఇలాంటి దాడులు చేయడం మంచిది కాదు. గతంలోనూ నా అనుచరులపై దాడులు చేశారు. ఫిర్యాదు చేసిన వెంటనే పోలీసులు చర్యలు తీసుకొని ఉంటే ఇవాళ మరోసారి దాడి జరిగి ఉండేది కాదు. ఇకపై మా కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదు. నేను ప్రతీకారం మొదలుపెడితే ఊహకు కూడా అందదు. ఈ ఘటనను సీఎం జగన్, పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్తా. నెల్లూరులో వైకాపాను సర్వనాశనం చేస్తున్నారు" అని రూప్కుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే అనిల్కుమార్ యాదవ్ తీరుపై ఆయన బాబాయ్ (డిప్యూటీ మేయర్) రూప్ కుమార్ యాదవ్ పద్యం రూపంలో విమర్శలు గుప్పించారు. వేమన పద్యాన్ని ఉదహరిస్తూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు..

## రైలులో దోపిడీ దొంగల బీభత్సం

కడప

తిరుపతి నుంచి గుంటూరు వెళుతున్న రైలు లో దొంగలు రెచ్చిపోయారు. కడపజిల్లాలో అర్ధరాత్రి ఇరుగపాడు రైల్వేస్టేషన్ దగ్గర దొంగలు బోగీలోకి చొరబడ్డారు. మహిళల మెడలో నుంచి బంగారం లాక్కెళ్లారు. ఎస్1 నుంచి ఎస్6 బోగీ వరకు దోపిడీ చేసారు. రైలులోకి చొరబడిన దొంగల సంఖ్య 20 నుంచి 25 మంది వుండవచ్చని సమాచారం. పోలీసులు దొంగలముఠా కోసం గాలిస్తున్నారు. చోరీ ఘటనతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురైయారు. గత అక్టోబరులో కూడా డెక్కన్ రైలులో బీభత్సం దొంగలముఠా సృష్టించిన విషయం తెలిసిందే.

## చంద్రబాబు వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ఎమ్మెల్యే అదీప్ రాజ్ నిరసన

**విశాఖపట్నం**

విశాఖ జిల్లా పెందుర్తి జంక్షన్ లో ఎమ్మెల్యే అదీప్ రాజ్ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు నిరసనకు దిగారు. తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడు చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వంపై చేసిన అనుచిత వ్యాఖ్య లకు నిరసనగా పెందుర్తి కూడలిలో మానవహారం చేప ట్టి ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర ద్రోహి చంద్రబా బు నాయు డు అంటూ నినాదాలతో హోరేత్తిం చారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి పాలా భిషేకం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అదీప్ రాజ్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రజలందరికీ మంచి చేయాలని ప్రభు త్వం ఇళ్ల పట్టాలను ఇస్తుంటే దాన్ని రాజకీయం చెయ్యడం సరికాదని చెప్పారు.

## విద్యుత్ కోతలుతో ప్రజలు ఇక్కట్లు

**ఇచ్ఛాపురం**

ఇచ్ఛాపురం లో గత నాలుగు రోజులుగా అప్రకటిత విద్యుత్ కోతలు వల్ల ప్రజలు అనేక ఇక్కట్ల కి గురవుతున్నారు. ఒక వైపు మండుతున్న ఎండలు మరోవైపు విద్యుత్ కోతలు తో ప్రజలు ఉక్కపోతల కు తల్లడిల్లుతున్నరు. రోజు రోజుకీ సూర్యడు ప్రచండ గాలులు కి ఇంట్లో ఉండలేక బయటకు రాలేక నరకయాతన అనుభవిస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు ఎటువంటి కోతలు లేవని ప్రకటనలు ఇస్తున్న ఇచ్ఛాపురం లో మాత్రం వేల పాల లేకుండ విద్యుత్ కోతలు విధించడం వల్ల అధికారుల తీరు పై మండిపడుతున్నారు. గతంలో కనీసం కోతలు విధించే వేళలు ముందుగ మీడియా ద్వార సమాచారం ఉండేది.. ఇప్పుడు అధికారులు మాత్రం వారి ఇష్టానుసారంగా కోతలు విధిస్తు ప్రజల సహనాన్ని పరీక్షిస్తున్నారు. అప్రకటిత విద్యుత్ కోతలు వల్ల ఇళ్లలో ఉన్నా ఫ్యాన్లు లైట్లు, జీఇ లు,బిల లు కాలిపోతున్నయి . ప్రజలు నుండీ తిరుగుబాటు రాకముందే అధికారులు తీరు లో మార్పు రావాలి పలువురు కోరుతున్నారు.

## పీలేరులో పట్టపగలే హత్య

**పీలేరు**

పట్టణం పోలీస్ స్టేషన్ కూత వేటు దూరంలో బాలాజీ నగర్ కు చెందిన రసూల్ సాహెబ్ కుమారుడు మొహమ్మద్ అలీ (35)ఇంట్లో నిద్రిస్తుండగా బైటికి పిలిచి కత్తితోపొడిచి చంపారు. ఘటన స్థానికంగా ఉద్రిక్తతను రేపింది. మృతుడు మహమ్మద్ అలీ చికిన్ సెంటర్ లో పనిచేసేవాడు అతనికి ఒక కొడుకు,ఇద్దరు కుమార్తెలు ఉన్నారుఘటనా స్థలం చేరుకున్న పీలేరు పోలీసులు కేసునమోదుచేసి దుండగులకోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## వైకాపాకు రోజులు దగ్గర పడ్డాయి

**నెల్లూరు**

నాయుడుపేట టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తున్న అరాచక పాలనకు ప్రజలే చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవడం జరిగిందన్నారు రాష్ట్రంలో నిత్యవసర సరుకుల ధరలు మరియు వంటగ్యాస్ ధరలు ఆకాశానికి అంటడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని రాష్ట్రంలో మళ్లీ తిరిగి అభివృద్ధి జరగాలంటే నిత్యవసర ధరలు అందుబాటులోకి రావాలన్నా ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్న ప్రజలందరూ చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి గా ఆశీర్వదించాలని ఆయన కోరారు

## వందే భారత్ రైలు లో విషాదం

**నల్గొండ**

వందే భారత్ ఎక్స్ ప్రెస్ ట్రైన్ లో ఓ వ్యక్తి గుండెపోటుకు గురయ్యాడు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో ట్రైన్ ను నల్గొండ జిల్లా మిర్యాలగూడ రైల్వే స్టేషన్ లో నిలిపి ఆ వ్యక్తిని మిర్యాలగూడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. హాస్పిటల్లో చికిత్స పొందుతూ ఆ వ్యక్తి మృతి చెందాడు.

సికింద్రాబాద్ మిర్పేటకు చెందిన 72 సంవత్సరాల ప్రభాకర్ అనే వ్యక్తి తన మనవరాలు పుట్టు వెంట్రుకల మొక్కు కోసం కుటుంబ సభ్యులతో కలసి తిరుపతికి బయలుదేరారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి వందే భారత్ ఎక్స్ప్రెస్ రైల్లో ప్రయాణిస్తుండగా నల్లగొండ దాటిన తర్వాత గుండె నొప్పిగా ఉండటంతో మిర్యాలగూడ రైల్వే స్టేషన్లో అత్యవసరంగా ట్రైన్ ను నిలిపివేశారు. అప్పటికే ట్రైన్ లో పలువురు ప్రయాణికులు ప్రభాకర్కు సి పి ఆర్ చేసి హుటాహుటిన అంబులెన్స్ లో మిర్యాలగూడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రభాకర్ తుది శ్వాస విడిచారు.

# మిస్సవుతున్న... వైసీపీ లాజిక్

**విజయవాడ :**

రాజధానిలో పేదలు ఉండకూడదా అని ప్రశ్నిస్తూ.. రాజదాని కోసం ల్యాండ్ పూలింగ్‌లో రైతులు ఇచ్చిన భూముల్లో సెంటు స్థలాలను ప్రభుత్వం పేదలకు పంపిణీ చేస్తోంది. ప్రశ్నించిన విపక్షాలపై అదే ఎదురుదాడి చేస్తోంది. ఇంకా సుప్రీంకోర్టులోనూ అదే వాదన వినిపించింది. రాజధానిలో పేదలకు కేటాయించిన ఐదు శాతం భూముల్లోనే స్థలాలు ఇస్తున్నామని చెప్పింది. దీంతో న్యాయస్థానం కూడా తాము జోక్యం చేసుకోబోమని తెలిపింది. కానీ ప్రభుత్వ విధానం ప్రకారం ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ విశాఖ. మరి రాజధానిలో ఇళ్ల స్థలాలని సుప్రీంకోర్టుకు చెప్పడం ద్వారా అమరావతి రాజధానిగా ప్రభుత్వం అంగీకరించినట్లయిందన్న వాదన వినిపిస్తోంది. హైకోర్టు, సుప్రీంకోర్టులో రాజధానిలో పేదలకు స్థలాలు ఇస్తున్నామని ప్రభుత్వం చెప్పింది. రాజధానిలో పేదలకు చోటు లేదా అని వాదిందించింది. ఇదంతా రికార్డెడ్. ఈ కారణంగానే న్యాయస్థానాలు స్థలాల పంపిణీ విషయంలో జోక్యం చేసుకోబోమన్నాయి. అమరావతి అంశంపై హైకోర్టు తర్పుపై సుప్రీంకోర్టులో ప్రభుత్వం సవాల్ చేసింది. వచ్చే జూలైలో విచారణ జరగాల్సి ఉంది. అమరావతే రాజధాని అని ప్రభత్వమే అత్యున్నత న్యాయస్థానం ముందు ప్రభుత్వం స్థలాల విషయంలో స్పష్టం చేసింది. జూలైలో జరగబోయే విచారణలో అమరావతే రాజధాని అని పేదలకు భూములు పంచారు కదా అని సుప్రీంకోర్టు ప్రశ్నిస్తే ప్రభుత్వం ఏం చెబుతుందన్న ప్రశ్న న్యాయనిపుణుల నుంచి వస్తోంది. రాజధానిలో అందరూ ఉండాలని పేదలకు రైతులు ఇచ్చిన భూములు ఇచ్చి ఇప్పుడు మళ్లీ రాజధాని విశాఖ అంటే.. అక్కడ భూములు కేటాయిస్తారా అనే మౌలికమైన ప్రశ్న సహజంగానే వస్తుందని చెబుతున్నారు. అమరావతి కూడా రాజధానే .. విశాఖ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ చేస్తాం అనే వాదన వినిపించడానికి అవకాశం ఉండక పోవచ్చు. ఎందుకంటే.. సుప్రీంకోర్టులో జరుగుతోంది మూడు రాజధానులపై విచారణ కాదు. సీఆర్డీఏ చట్టం అమలు, ప్రభుత్వ ఉల్లంఘనలపై జరుగుతోంది. ఒప్పందం ప్రకారం రాజధానిని అమరావతిలోనే నిర్మించాలి. రైతులకు ఒప్పందం ప్రకారం కల్పించాల్సిన ప్రయోజనాలు కల్పించాలి. వాటిని అమలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. వాటిని అమలు చేయకుండా రాజధానిపై వేరే చట్టాలు చేయలేరని రిట్ ఆఫ్ మాండమస్ ఇచ్చింది. అంతే కానీ మూడు రాజధానుల బిల్లు కూడా ఉపసంహరించుకున్నందున ఆ ప్రస్తావన అసలు ఉండదని న్యాయనిపుణులు అంచనా వేస్తున్నారు. అమరావతి కూడా రాజధానే అంటే చట్టప్రకారం చెల్లదు. సీఆర్డీఏ ఒప్పందం ప్రకారం రాజధాని అమరావతిగా నిర్ధారించారు. ఒప్పందం చేసుకున్నారు. దాన్ని అమలు చేయాలి. లేకపోతే ప్రభుత్వం ప్రజలకు.. ముఖ్యంగా రైతులకు ద్రోహం చేసినట్లే అని విపక్షాలు గుర్తు చేస్తున్నాయి. మొత్తంగా పేదల ఇళ్ల స్థలాల పేరుతో ప్రభుత్వం చేసిన వాద నలు.. అంతిమంగా ప్రభుత్వ వాదనకు వ్యతిరేకంగా.. అమరావతి రాజధానికి మద్దతుగా ఉన్నాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. జూలైలో జరిగే విచారణలో ఇదే ప్రభుత్వానికి ఇబ్బందిగా మారితే వ్యూహాత్మ తప్పిదం చేసినట్లే అవుతుందని న్యాయవర్గాలు చెబుతున్నాయి.

# పొత్తులకు ఓకే....

**విజయవాడ :**

ఆంధ్రప్రదేశ్ బీజేపీ నేతలు పొత్తులపై కీలక వ్యాఖ్యలు చేస్తున్నారు. గన్నవరంలో జరిగిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో ఎన్నికల సమయంలో పొత్తులపై నిర్ణయం తీసుకుంటామని మాజీ కేంద్ర మంత్రి , బీజేపీ సీనియర్ నేత పురంధేశ్వరి ప్రకటించారు. పొత్తులపై కేంద్ర నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని పురంధేశ్వరి ఆమె స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులను జాతీయ నాయకులకు వివరిస్తున్నామన్నారు. పార్టీ అంతర్గత చర్చలను మీడియాకు తాను చెప్పలేనన్నారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతుందన్నారు. అన్ని రంగాల్లో వైసీపీ సర్కార్ వైఫల్యం చెందిందని ఆమె విమర్శించారు. జగన్ సర్కార్ పై చార్జీషీట్లు నిర్వహిస్తున్న విషయాన్ని పురంధేశ్వరి తెలిపారు. గ్రామం నుండి రాష్ట్రస్థాయి వరకు ప్రభుత్వ అవినీతిపై చార్జీషీట్ విడుదల చేస్తున్నామన్నారు. ఏపీ బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు కూడా పొత్తులపై కామెంట్లు చేశారు. పొత్తులపై చర్చ లేదని. అధిష్టానానికి అన్నీ వివరించామని స్పష్టం చేశారు. పొత్తు అంశం తాము చర్చించలేదని మరో క్లారిటీ ఇచ్చారు. జనసేనతో తమ పొత్తు కొనసాగుతుందని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికలకు ఎలా వెళ్లాలి అనేది అధిష్టానమే నిర్ణయిస్తుంది అని, పవన్ కళ్యాణ్ చేసిన సూచనలపై జాతీయ నాయకత్వం ఆలోచిస్తుందని జీవీఎల్ నరసింహారావు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఎలా వెళ్లాలనేది అధిష్టానమే నిర్ణయిస్తుందని..మరి ముఖ్యంగా పవన్ కళ్యాణ్ చేసిన సూచనలపై జాతీయ నాయకత్వం ఆలోచిస్తోందని తెలిపారు వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఓటమే లక్ష్యంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారు. తనకు ముఖ్యమంత్రి పదవి ముఖ్యం కాదని రాష్ట్రం సంక్షేమమే ముఖ్యమని దాని కోసం తాను పనిచేస్తానని వైసీపీ వ్యతిరేక ఓటు చీలనివ్వను అని పదే పదే చెబుతున్నారు. దీని కోసం పొత్తుల గురించి కూడా పవన్ నెట్వర్క్ చేస్తున్నారు. పొత్తుల గురించి ప్రధానంగా ఏపీలో చర్చ జరుగుతోంది. టీడీపీ,జనసేన పొత్తు ఖరారు అనే సంకేతాలు వినిపిస్తున్నాయి. కానీ దీనిపై ఇరు పార్టీల అధినేతలు ఎక్కడా క్లారిటీ ఇవ్వకపోయినా ప్రజల్లో మాత్రం వీరిద్దరి పొత్తు ఖరారు అనే అభిప్రాయం నాటుకుపోయింది. ఇక పోతే బీజేపీ పవన్ తో మా పొత్తు కొనసాగుతుందని స్పష్టం చేసింది. టీడీపీతో పవన్ పొత్తు పెట్టుకుంటే తాము జనసేనతో పొత్తులో ఉండం అని ఏపీ బీజేపీ నేతలు చెబుతున్నారు. కానీ పవన్ మాత్రం వైసీపీని గద్దె దించాలంటే టీడీపీతో పొత్తు అవసరమనే అభిప్రాయపడుతున్నట్లుగా తెలుస్తోంది. అదే సమయంలో బీజేపీని కూడా ఒప్పించి పొత్తుతో కొనసాగాలని యోచిస్తున్నారు. అదే విషయాన్ని చెబుతున్నారు. ఈక్రమంలో బీజేపీ ఎంపీ జీవీఎల్ చేసిన వ్యాఖ్యలు పవన్ కల్యాణ్ అంటే బీజేపీ అధిష్టానికి ఎంతటి గురి ఉందో అర్థమవుతోంది. ఏపీలో పొత్తుల గురించి..రాజకీయ పరిస్థితుల గురించి పవన్ కల్యాణ్ సూచనలను బీజేపీ జాతీయ వర్గం ఆలోచిస్తోందని చెప్పడం కీలకమైన మార్పుగా భావిస్తున్నారు.

# ఇట్లు..మీ విధేయుడు రాపాక...

**రాజమండ్రి :**



జనసేన పార్టీ ఏకైక ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు కుమారుడి పెళ్లి పత్రిక సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ పత్రికపై ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, భారతి దంపతుల ఫోటోను అచ్చు వేయించడంతో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు, నాగరత్నం దంపతుల కుమారుడి వివాహం జూన్ 7న రాత్రి ఒంటి గంటకు జరుగనుంది. శుభలేఖలపై 'మాకు దైవ సమానులైన మా ప్రియతమ నాయకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, భారతమ్మ గార్ల ఆశీస్సులతో..' అంటూ అచ్చు వేయించారు. జనసేన ఎమ్మెల్యే కుమారుడి పెళ్లి శుభలేఖపై వైఎస్సార్‌సీపీ అధినేత, సీఎం జగన్ ఫోటోను ముద్రించడం ఆసక్తికరంగా మారింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు సైతం ఈ శుభలేఖను షేర్ చేస్తూ.. హర్షం వ్యక్తం చేస్తున్నారు.2019 అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన తరఫున గెలుపొందిన ఏకైక ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్. స్వయంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రెండు స్థానాల నుంచి పోటీ చేసి ఓడిపోవడంతో పాటు, ఆ పార్టీ తరఫున పోటీ చేసిన ఇతర నాయకులందరూ ఓటమి పాలైన వేళ.. రాపాక గెలుపు సంచలనంగా మారింది. రాజోలు నుంచి ఎన్నికైన రాపాక.. గెలిచిన తొలినాళ్లలో అధికార పార్టీలో చేరేది లేదని తేల్చి చెప్పారు. జనసేనలో ఉంటే తానే నంబర్ 1 అని, అదే వైఎస్సార్సీపీలోకి వెళ్తే.. తన నంబర్ 152 అవుతుందని తనదైన శైలిలో చెప్పి నవ్వులు పూయించారు. దీంతో జనసైనికులు ఫుల్ ఖుషీ అయ్యారు.అయితే, ఆ తర్వాత రాపాక తీరు మారింది. అధికార పార్టీతో సన్నిహితంగా మెలగడం మొదలుపెట్టారు. వీలు కుదిరినప్పుడల్లా జగన్ పట్ల విధేయత చాటుకున్నారు. అంతేకాదు.. 2020 డిసెంబర్లో తన కుమారుడు వెంకట్రామ్‌ను జగన్ సమక్షంలో వైఎస్సార్సీపీలో చేర్పించారు.గతేడాది జూన్‌లో పి.గన్నవరం నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ప్లీనరీ నిర్వహించింది. ఈ ప్లీనరీకి జనసేన ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్ హాజరయ్యారు. అంతేకాదు.. వైఎస్సార్సీపీ కండువా కప్పుకొని మరీ వేదికపై కూర్చున్నారు. అప్పట్లో ఇది చర్చనీయాంశం అయ్యింది. తనకు ఏ పార్టీతో పని లేదని.. ప్రజాసేవతోనే పని అని చెబుతున్న రాపాక.. వచ్చే ఎన్నికల్లో రాజోలు నుంచి వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేసేందుకు పావులు కదుపుతున్నట్లు సమాచారం.

## చిన్నారి కంట్లోంచి రాలుతున్న ప్లాస్టిక్ ముక్కలు

**మహబూబాబాద్**

మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం పెద్ద కృష్టాపురం గ్రామంలో చిన్నారి కంటి నుండి ప్లాస్టిక్ ముక్కలు రాలి పడుతున్నాయి. భూక్య సౌజన్య అనే 1 వ తరగతి విద్యార్థిని కంటి నుండి ప్లాస్టిక్, ఇనుము, పేపర్ ముక్కలు రాలుతున్నాయి. చిన్నారి గత వారం రోజులుగా ఈ వింత సమస్యతో బాధ పడుతోంది. ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు, ఆమెను .ఖమ్మం హస్పటల్ కి తీసుకువచ్చారు. మెరుగైన వైద్యం విషయంలో పాపను ప్రభుత్వం చొరవ తీసుకోవాలంటూ తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బ్యారక్ కూలి జవాన్లకు గాయాలు

**బస్తర్**

చత్తీస్ ఘడ్ రాష్ట్రం బస్తర్ జిల్లా లో భారీ వర్షం కురిసింది. గాలి,వాన బీభత్సానికి సీఆర్పిఎఫ్ క్యాంపు ధ్వంసం అయిది. ఘటనలో జవాన్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. శుక్రవారం రాత్రి ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షానికి బస్తర్ జిల్లా సెదువా గ్రామంలో ఉన్న సీఆర్పిఎఫ్ 241 బెటాలియన్ క్యాంపులో ఒక బ్యారక్ కూలిపోయింది. బ్యారక్ కుప్పకూరడంతో అందులో నిద్రిస్తున్న 12 మంది జవాన్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని వైద్యం కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## ప్రియురాలిని కడతేర్చిన ప్రియుడు

**విశాఖపట్నం**

విశాఖపట్నం బీచ్ లో ప్రియురాలని హత్య చేసిని ప్రియుడు గోపాల్ పోలీస్ స్టేషన్ లో లొంగిపోయాడు. శ్రావణి, గోపాల్ ఇద్దరు గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. అయితే, తన లవర్ శ్రావణి వేరొకరితో చనువుగా ఉంటుందని ప్రియుడు గోపాల్ తట్టుకోలేక పోయాడు. శుక్రవారం అర్ధరాత్రి గోకుల్ పార్క్ బీచ్ వద్ద ప్రియురాలు శ్రావణిని గొంతు నలిపి చంపేసాడు. తరువా గాజువాక పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడు. ఎం.ఆర్.పేట సిఐ రమణమూర్తి దర్యాప్తు చేస్తున్నారు.

## అట్టహాసంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు..

**నంద్యాల**

స్థానిక నంద్యాల పట్టణంలోని తులసి రెడ్డి వారి కార్యాలయంలో శనివారం రోజు జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కేక్ కట్ చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు తులసి రెడ్డి తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్ కృపాకర్, తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త బబ్బూరి కృష్ణయ్య, కాంట్రాక్టర్ మండ్ల గుర్రప్ప, జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ప్రెసిడెంట్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతం గా ఎల్ఎల్ బి వార్షిక పరీక్షలు

**విశాఖపట్నం**

ఎల్ ఎల్ బి ఐదేళ్ల లా కోర్సు వార్షిక పరీక్షలు గురువారం ఏవిఎన్ కాలేజీ లో ప్రశాంతం గా జరిగాయి. ప్రదమ సంవత్సర పరీక్షలు ల్లో విద్యార్డుల కు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు ను కాలేజీ ప్రిన్సిపల్‌సింహాద్రినాయుడు పర్యవేక్షణ లో నిర్వహించారు. దూరప్రాంతాల నుండి వచ్చే విద్యార్థుల ఇబ్బందులు కలుగకుండా కాలేజీ అన్ని వసతులు కల్పించారు. మాస్ కాపీయింగ్ జరగకుండా ప్రత్యేక స్క్వాడ్ పర్యవేక్షిం చింది.ఎండ కు ఇబ్బందులు కలుగకుండా వాటర్ బాటిల్స్ ను అందజేశారు

## రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ ప్లీజ్ కాంపిటీషన్ జయప్రదం చేయండి

**నారాయణఖేడ్**

రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ ప్లీజ్ కాంపిటీషన్ జయప్రదం చేయండని టిపిసిసి ఉపాధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి కోరారు, నారాయణ్ ఖేడ్ లో అయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన నిరుద్యోగ యువత యువకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన తెలిపారు. ఈ క్రిష్ కాంపిటీషన్లో పాల్గొన్న తెలంగాణలోని ప్రతి నియోజకవర్గానికి మొదటి బహుమతి లాప్టాప్ రెండో బహుమతి స్మార్ట్ఫోన్ మూడో బహుమతి ట్యాబ్లెట్ ప్రతి నియోజకవర్గానికి 40 ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరుగుతుందని ఈ క్రిష్ కాంపిటీషన్లో అందరూ పాల్గొనవలసిందిగా ఆయన తెలిపారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**మహబూబాబాద్**

గూడూరు మండలం గుండెంగా గ్రామంలో ఈ రోజు మహబూబాబాద్ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గూడూరు మండల ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు బోడ కిషన్ నాయక్ బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు చీకటి వీరన్న మాజీ సర్పంచ్ చీకటి శ్రీనివాస్ గ్రామ ఉపసర్పంచ్ చీకటి పద్మ సర్పంచ్ బోడ మంగీలాల్ నాయక్ మాజీ సర్పంచ్ మధ్య నాయక్ బాలు నాయక్ ఉప సర్పంచ్ భాస్కర్ జాను నాయక్ కందిక ఐలయ్య కందిక యాకయ్య బిఆర్ఎస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కందిక రాజు బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు బోడ రాజేందర్ బోడ గోపి హరిలాల్ బొడ్డుపల్లి రాజు సోషల్ మీడియా వారియర్ మూడు రవి బిక్కు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరిలో మిస్టరీ మంటలు...

**తిరుపతి:**

తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం కొత్త శానంబట్ల గ్రామంలో మిస్టరీ మంటల సస్పెన్స్ కొనసాగుతోంది. గ్రామంలోని పలు ఇళ్లలో అకస్మాత్తుగా మంటలు చెలరేగుతున్నాయి. మంటలకు కారణం ఏంటో, ఎక్కడ నుంచి వ్యాపిస్తున్నాయో కూడా అర్థం కావట్లేదు. 20 రోజులుగా గ్రామస్థులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఏడు ఇళ్లలో ఉన్నపళంగా మంటలు చేలరేగాయి. పొలాల వద్ద గడ్డివాములు కాలిపోయాయి. కప్‌బోర్డులో అకస్మాత్తుగా మంటలు చెలరేగి దుస్తులు కాలిపోయాయి. ఇటీవల ఏకంగా ఓ మహిళ కట్టుకున్న చీరకే మంటలు అంటుకున్నాయి. గ్రామంలో పోలీసులు పికెటింగ్ ఏర్పాటు చేశారు. ఇళ్లలో ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించింది. ఇదిలా ఉండగా.. గ్రామస్థులు మరో సంచలన విషయాన్ని తెరపైకి తెచ్చారు. 40 ఏళ్ల కిందట గ్రామంలో జరిగిన సంఘటనను గుర్తు చేస్తున్నారు. అసలేం జరిగింది?గ్రామస్థుల్లో ఆందోళన పెరిగింది. బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. బట్టలన్నీ మూటగట్టి ఆరుబయటే ఉంచుతున్నారు. ఏ క్షణాన, ఏ వైపు నుంచి మంటలు వ్యాపిస్తాయోనని ఆందోళన చెందుతున్నారు. కొంత మంది ఇళ్లకు తాళం వేసి బంధువుల ఇళ్లకు వెళ్లిపోయారు. గ్రామంలో పోలీసులు పికెటింగ్ ఏర్పాటు చేశారు. 60 మంది పోలీసులు 5 బృందాలుగా విడిపోయి మంగళవారం ఇంటింటా తనిఖీలు నిర్వహించారు.గ్రామానికి ఏదో అరిష్టం జరుగుతోందని గ్రామస్థులు చెబుతున్నారు. మంత్రగాళ్లను ఆశ్రయించి ఇప్పటికే పూజలు చేయించారు. గ్రామాన్ని అష్టబంధనం చేశారు. గ్రామ దేవతకు పూజలు చేస్తుండగా.. అక్కడికి సమీపంలో తాళం వేసిన ఇంట్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇప్పటివరకు పిల్లపాలెం అన్నదమ్ములకు సంబంధించిన నాలుగు ఇళ్లలో, వారి పొలాల్లో మాత్రమే మంటలు వ్యాప్తి చెందగా.. ప్రస్తుతం ఇతరుల ఇళ్లలోనూ మంటలు వ్యాపిస్తున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు.30 రోజుల కిందట గ్రామంలోకి ఓ బుడబుక్కలి వాడు భిక్షాటన కోసం వచ్చాడని గ్రామస్థులు చెబుతున్నారు. అతడు శపించడం వల్లే ఈ అనర్థాలు జరుగుతున్నాయని అనుమానిస్తున్నారు. 'బుడబుక్కలి వాడు ఎక్కువ డబ్బులు భిక్షగా వేయాలని అడిగాడు. తక్కువ భిక్ష వేస్తే.. తగిన మూల్యం తప్పదంటూ హెచ్చరించాడు. అతడి తీరును చూసి కొంత మంది గ్రామస్థులు అతడిని తిట్టి గ్రామం నుంచి పంపేశారు. ఆ తర్వాత రోజు నుంచే అకస్మాత్తుగా మంటలు వ్యాపిస్తున్నాయి. అతడు క్షుద్ర ప్రయోగం చేసి ఉంటాడు' అని గ్రామానికి చెందిన ఓ పెద్దాయన తెలిపారు .ప్రశాంతతకు మారుపేరైన శానంబట్ల గ్రామంలో 40 ఏళ్ల కిందట కూడా ఇదే విధంగా మంటలు వ్యాపించేవని కొంత మంది వృద్ధులు చెప్పారు. నాడు వరుసగా పూరి గుడిసెలు దగ్ధమయ్యాయని గుర్తుచేసుకున్నారు. అదే తీరున నేడు బట్టలు, గడ్డివాములు దగ్ధం అవుతున్నాయని చెబుతున్నారు. నాడు కూడా గ్రామంలోకి వచ్చిన ఓ బుడబుక్కలివాడు గ్రామస్థులు ఇచ్చిన భిక్షకు సంతృప్తిచెందక శాపం పెట్టాడని, క్షుద్రపూజలు చేశాడని చెబుతున్నారు. ఊరి పెద్దలు నాడు ఓ భూత వైద్యుడిని సంప్రదించి, ఆ సమస్యను పరిష్కరించారని చెప్పారు.అగ్ని ప్రమాదాలు సంభవించిన ఇళ్లను క్లూస్ టీం సందర్శించి, ఆధారాలను సేకరించింది. వాటిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. మంటలు చెలరేగటానికి గల కారణాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. రసాయన చర్య వల్ల మంటలు సంభవించవచ్చని భావిస్తున్నారు. ఫోరెన్సిక్ ల్యాబ్ ఇవ్వనున్న రిపోర్ట్‌లో ఏం చెబుతారనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. 'శానంబట్ల గ్రామంలో మిస్టరీ మంటలను ఛేదిస్తాం. వివరాలు సేకరించాం. ప్రజలు క్షుద్రపూజలు, మూఢనమ్మకాలు నమ్మొద్దు' అని చంద్రగిరి డీఎస్పీ యశ్వంత్ అన్నారు.గ్రామస్థుల ఆందోళనతో శానంబట్లలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. నిత్యం 30 మంది పోలీసులతో పహారా కాస్తున్నారు. గ్రామంలోకి వచ్చే బయట వ్యక్తులను, గ్రామం నుంచి బయటికి వెళ్లేవారిని క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. గ్రామంలో పలు ఆంక్షలు విధించారు. అత్యవసర సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు అధికారులు తెలిపారు. మిస్టరీ మంటల నుంచి త్వరగా పరిష్కారం దొరుకుతుందని గ్రామస్థులు ఆశగా ఎదురుచూస్తున్నారు. 'పిల్లాపాపలతో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నాం. ఆ దేవుడే కాపాడాలి. ఈ సమస్య నుంచి త్వరగా బయటపడాలి' అంటూ గ్రామస్థులు కంటతడి పెడుతున్నారు.

## స్టీల్ ప్లాంట్ కోసం కేఏ పాల్ ఎన్ని వేల కోట్లు సిద్ధం చేశారో తెలుసా

**విశాఖపట్నం**

వైజాగ్ స్టీల్ ప్లాంట్ కోసం 4 వేల కోట్లు ఏర్పాటు చేస్తానంటూ ప్రక టించని కేఏపాల్ అన్నట్లుగా నాలుగు వేల కోట్లు రెడీ చేశానంటూ ప్రకటించా రు.కేంద్రం అనుమతి ఇస్తే..సమస్య తొలగినట్టేనని అన్నారు పాల్. వైజాగ్ స్టీల్ ప్లాంట్ కోసం 4 వేల కోట్లు రెడీ చేసి వచ్చాన ని,కేంద్రం అను మతి ఇస్తే..సమస్య తొలగినట్టేనని అన్నారు.త్వరలో కేం ద్రం నుంచి అనుమతి వస్తుంద ని,జేడీ లక్ష్మి నారాయణను ప్రజాశాంతి పార్టీలో చేరా లని ఆహ్వానిం చానని తెలిపారు. గద్దర్ లాంటి ప్రజా నాయకులే ప్రజాశాంతి పార్టీలో చేరు తున్నారటూ చెప్పు కొచ్చారు. ఏపీ, తెలంగాణ ఎన్నికల్లో తాను పోటీ చేస్తు న్నానని తెలిపారు.ప్రజాశాంతి పార్టీ నుంచి అన్ని స్థానా ల్లోను తమ అభ్య ర్థులు పోటీ చేస్తారని తెలిపా రు.కేఏ పాల్ మరోసారి చంద్రబాబు, పవన్ కల్యాణ్ లపై విమర్శలు చేశారు. చంద్ర బాబు విశాఖ రావడం అన వసరమ న్నారు. పవన్ పార్టీ అభ్యర్థులకు బుద్ధి వచ్చిందా? అంటూ ప్రశ్నించారు.జన సేన నుంచి ప్రజాశాంతి పార్టీలో చేరితే ఒక్కో అభ్యర్థికి అభివృద్ధి కోసం 100 కోట్లు ఇస్తానని ప్రకటించారు.

## రూ.2000 ఉపసంహరించుకోవడం ఏకపక్ష నిర్ణయం

**హైదరాబాద్**

రూ.2000 నోటును చెలామణి నుండి ఉపసంహరించుకోవడం మోడీ ప్రభుత్వ యొక్క మరొక అసంబద్ధమైన, అశాస్త్రీయమైన ఒ ఏకపక్ష చిల్లర వక్ర నిర్ణయమని బీఆర్ ఎస్ నేత దాసోజు శ్రవణ్ అన్నారు. 2016 సంవత్సరంలో, నల్లధనాన్ని అరికట్టడం మరియు ఉగ్రవాదులను నియంత్రించడం అనే కుంటి సాకుతో నోట్ల రద్దును ప్రవేశపెట్టారు. కానీ అది విధ్వంసం సృష్టించింది 100 మందికి పైగా మరణాలకు కూడా కారణమైందని అన్నారు. అప్పుడు మిస్టీరియస్ గా రూ. 1000 నోటు స్థానంలో రూ.2000 నోటును ప్రవేశపెట్టారు. . ఇప్పుడు 6 1/2 సంవత్సరాల తర్వాత, రూ. 2000 నోటును ఎందుకు ఉపసంహరించుకుంటున్నారు? ఇది అర్థంలేనిది? భారతదేశం ప్రజాస్వామ్య దేశమని మోడీ ప్రభుత్వం మరచిపోతోంది. అటువంటి కీలక నిర్ణయం ప్రతిపక్షంతో సహా వివిధ వాటాదారులతో, ప్రతిపక్ష పార్టీలతో బహిరంగ చర్చ జరగాలి. మోదీ భారతదేశాన్ని తన వ్యక్తిగత ఆస్తిగా పరిగణిస్తున్నారు. ఇటువంటి కీలకమైన జాతీయ వ్యవహారం చర్చించబడాలి కానీ నియంతృత్వంగా అమలు చేయకూడదు. మొత్తం మీద, డీమోనిటైజేషన్ ఒక పెద్ద స్కామ్గా కనిపిస్తోంది, దీనిని విచారించాల్సిన అవసరం ఉంది మరియు ఇంతకుముందు పెద్ద నోట్ల రద్దుతో భారతదేశానికి ఎలాంటి ప్రయోజనం కలిగింది అని మోడీ జాతికి సమాధానం చెప్పాలి? రూ. 2000 నోటు ఉపసంహరణతో భారతదేశం ఎలా ప్రయోజనం పొందుతుంది అని కూడా చెప్పాలని అయన అన్నారు.

# డీకే ను ఫాలో అవుతున్న రేవంత్

**హైదరాబాద్:**

రాజకీయాల్లో పార్టీ గెలుస్తుంది అనే మూమెంట్ తెచ్చుకోవాలంటే ముందుగా ఆ పార్టీలో చేరికలు జరుగుతూ ఉండాలి. ఒకరి తర్వాత ఒకరు పేరున్న నేతలు వచ్చి చేరుతూ ఉంటే.. గెలిచే పార్టీ అన్న భావన ప్రజల్లో ఏర్పడుతుంది. గత కొన్నాళ్లుగా ఈ అడ్వాంటేజ్ ఎక్కువగా భారత రాష్ట్ర సమితి పార్టీకి ఉంది. చేరే వాళ్లు ఎవరైనా ఉంటే ఇతర పార్టీల నుంచి ఆ పార్టీలో చేరేవారు. కానీ ఆ ఒరవడిని అందిపుచ్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోంది. కర్ణాటకలో ఏ పార్టీ గెలిస్తే తెలంగాణలో ఆ పార్టీకి అడ్వాంటేజ్ ఉంటుందనే ప్రచారం ముంచు నుంచీ జరగడం.. ఇప్పుడు కాంగ్రెస్ గెలవడంతో రేవంత్ రెడ్డి ఆ అడ్వాంటేజ్ ను గరిష్ఠ స్థాయిలో వాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. నేతల్ని పేర్లు పెట్టి మరీ పిలిచి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. ఇది తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశమవుతోంది. టీ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చాలా ప్లాన్డ్ గా కొంత మంది పేర్లు పెట్టి మరీ పార్టీలోకి రావాలని అడుగుతున్నారు. వారిలో ఈటల రాజేందర్ , కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి , కేపీ వివేక్ వంటి వారు ఉన్నారు. వీరంతా బీజేపీ నేతలు. అంతే కాదు. ఇటీవలి కాలంలో వీరంతా బీజేపీలో తమకు ప్రాధాన్యం దక్కడం లేదని అసంతృప్తికి గురవుతున్న వాళ్లేనన్న ప్రచారం ఉంది. ఈటల రాజేందర్ చాలా కాలం నుంచి బీజేపీలో సైలెంట్ గా ఉండాల్సి వస్తోంది. ఆయనను టీ బీజేపీ అధ్యక్షుడిని చేస్తారని అనుకున్నారు కానీ అలాంటి చాన్స్ లేదనే సంకేతాలు రావడంతో ఆయన తీవ్ర నిర్ణయం



తీసుకుంటారంటున్నారు. ఇక కేపీ వివేక్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి మొదట్లో యాక్టివ్ గా ఉండేవారు. ఇటీవల ఎక్కడైనా కనిపించడం గగనం అయింది. కొండా విశ్వేశ్వర్ రెడ్డి తన నియోజవకర్గంలో అమిత్ షాతో సభ నిర్వహించారు. కానీ ఆయన బీజేపీ విషయంలో ఎంత చురుగ్గా ఉన్నారో అంచనా వేయడం కష్టం. వివేక్.. తనకు ప్రాధాన్యత విషయంలో అంత సంతృప్తిగా లేరని కొంత కాలంగా ప్రచారం జరుగుతోంది. రేవంత్ రెడ్డి వ్యూహాత్మక రాజకీయం చేస్తున్నారు. కాంగ్రెస్ గెలవడం.. పదవులు పొందడం కాదు ముందు కేసీఆర్ ను పదవీచ్యుతుడిని చేద్దామని కలిసి రమ్మని పిలుపునిస్తున్నారు. అంతా కేసీఆర్ బాధితులే కావడంతో ఆ వైపు నుంచి రేవంత్ ప్రయత్నిస్తున్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి అయితే కేసీఆర్ ను ఎవరు ఓడించగలరో ఆ పార్టీలోనే చేరుతానని చెబుతూ వచ్చారు. ఈటల లక్ష్యం కూడా కేసీఆర్ ను ఓడించడమే. రేవంత్ పీసీసీ చీఫ్ కాక ముందు ఆ పార్టీ ఎంతో కొంత రేసులోకి వస్తుందని నమ్మకం పెట్టుకోలేకపోయారు. కానీ రేవంత్ పీసీసీ చీఫ్ అయ్యాక పరిస్థితి మారిందని నమ్ముతున్నారు. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడంతో ప్రజల్లో మార్పు కనిపిస్తోందన్న అభిప్రాయం వినిపిస్తోంది. అదే సమయంలో కేసీఆర్ కు రెండు సార్లు చాన్సిచ్చాం కదా.. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కు ఈ సారి అవకాశం ఇద్దాం అనే భావన ప్రజల్లో వస్తే.. . ఎన్నికలు ఏకపక్షంగా మారే అవకాశాలు ఉన్నాయి. అయితే ప్రజల్లో అలాంటి భావన రావాలంటే కాంగ్రెస్ బలంగా ఉందని..గెలుస్తుందన్న నమ్మకం రావాలి. అలాంటి భావన రావాలంటే రికలు పెరగాలి. అందుకే రేవంత్.. కేసీఆర్ ను ఓడిద్దాం రమ్మని పిలుస్తున్నారు. బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ అయిన జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏ పార్టీలో చేరాలా అని చూస్తున్నారు. కర్ణాటక ఎన్నికల తర్వాత ఖమ్మంలో బీజేపీకి అసలు క్యాడరే లేరని పొంగులేటి శ్రీనివాసరెడ్డి నెగెటివ్ వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి కూడా వారు కాంగ్రెస్ లోకే వస్తారని నమ్మకంగా ఉన్నారు. ఇప్పుడు తాను పిలుస్తున్న ముఖ్య నేతల్లోనూ కొంత మంది ఖచ్చితంగా వస్తారని అనుకుంటున్నారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ సిట్టింగ్‌లకే టిక్కెట్లు అని ప్రకటిస్తే... పలు నియోజకవర్గాల్లో ప్రత్యామ్నాయంగా ఉన్న నేతలు కాంగ్రెస్ వైపే చూస్తారు. ముఖ్యంగా ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో బలమైన నేతలు ఉన్నారు. వారు సైలెంట్ గా ఉండరు. వేరే పార్టీల్లో చేరిపోతారు. బీజేపీ తట్టుకోలేదు అన్న పరిస్థితి కనిపిస్తే.. బలమైన నేతలూ కాంగ్రెస్ వైపే చూస్తారు. అందుకే రేవంత్ ముందు నుంచీ.. కాంగ్రెస్ ఉంది అనే భావన వారిలో నెలకొల్పుతున్నారు. ఇది సత్ఫలితాలను ఇవ్వడానికే ఎక్కువ అవకాశం ఉంది.

## ప్రైవేటు కాలేజీల యజమానుల ర్యాలీ

**కడప**

రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల అధికారాలను హరించకుండా పరిరక్షించి, జగనన్న విద్య దీవెన కాలేజ్ ప్రిన్సిపాల్ అకౌంట్ లో జమ చేయాలని, పెరుగుతున్న ఖర్చులకు అనుగునంగా డిగ్రీ కళాశాల ఫ్రీజులను 25 వేల నుండి 30 వేల వరకు పెంచాలని ఎపి ప్రైవేట్ డిగ్రీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర నేతలు డిమాండ్ చేశారు. గ్రేటర్ రాయలసీమ పరిధిలోని అనంతపురం, కర్నూలు, చిత్తూరు, నెల్లూరు,కడప జిల్లాల ప్రతినిధుల ఆత్మీయ సమావేశం కడపలో నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర లో ని అన్ని జిల్లాల నుండి హాజరయ్యారు. నగరంలోని జిల్లా పరిషత్ అవరణం నుండి కోటిరెడ్డి సర్కిల్ మీదుగా ర్యాలీ జరిపారు. ఆనంతరం హరిత హోటల్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు గుండారెడ్డి మాట్లాడుతూ వివిధ యూనివర్సిటీల అధికారాలను హరించకుండా పరిరక్షించి, జగనన్న విద్య దీవెన కాలేజ్ ప్రిన్సిపాల్ అకౌంట్ లో జమ చేయాలని, పెరుగుతున్న ఖర్చులకు అనుగునంగా డిగ్రీ కళాశాల ఫ్రీజులను 25 వేల నుండి 30 వేల వరకు పెంచాలని కోరారు. డిగ్రీ కళాశాలల పై కీలక నిర్ణయలు తీసుకునేటప్పుడు సమావేశాల్లోడిగ్రీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ ప్రతినిధులను భాగస్వామ్యం చేయాల అన్నారు. కాలేజీల ఆఫీలియేషన్ కనీసం 2 సంవత్స రాలకు ఒక సారి నిర్వహించి, జీవో నెంబర్ 36 ని వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. డిగ్రీ కళాశాలలో ఆన్ లైన్ అడ్మిషన్లు రద్దు చేయాలని, 30 శాతం మేనేజ్మెంట్ కోటాను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. సింగిల్ మేజర్ సబ్ జెక్ట్స్ ని మరింత అధ్యయనం తర్వాత అమలు చేయాలని సూచించారు.

# పొంగులేటి చేరికపై ఉత్కంఠ

**ఖమ్మం**



మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏ పార్టీలోకి వెళతారు అన్నది తర్వాత... ఆయన ఎక్కడ పోటీ చేస్తారన్నదే కావాలి అంటూ ఆయన అభిమానులు మల్లగుల్లాలు పడుతున్నారు.గత కొంత కాలంగా మీడియా ఇంటర్వ్యూలతో కొనసాగుతున్న పొంగులేటి జర్నీ ఖమ్మం ఆత్మీయ సమావేశంతో హైప్ కు చేరే అవకాశం ఉంది. ఖమ్మంలో ఇప్పటికే పాగా వేసిన రవాణా శాఖ మంత్రిని ఢీ కొట్టే సమర్థుడు కానరాని దూరంగా ఉన్నారు.అజయ్ కుమార్ ను ఢీ కొట్టే సత్తా పొంగులేటికి తప్ప మరెవరికీ లేదని పొలిటికల్ కారిడర్ లో ఫిక్స్ అయింది.దీంతో ఖమ్మం వెరీ హాట్ గురూ అనే రేంజ్ లోకి వెళ్లింది.రాష్ట్రంలో అత్యంత ఖరీదైన10 నియోజకవర్గాలలో ఖమ్మం ఒకటిగా నిలవనుంది.దీంతో ఖమ్మం వైపు అందరి దృష్టి పడింది. తాజాగా ఖమ్మం గుమ్మంలో పొంగులేటి ఆత్మీయ సమావేశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.ఖమ్మంలో జరిగే ఆత్మీయ సమావేశంలో ఖమ్మం బరిలో నిలిచేది ఎవరూ అన్న క్లారిటీ వస్తుందని పొంగులేటి అభిమానులు అంచ వేస్తున్నారు.బిఆర్ఎస్ నుంచి బహిష్కరణకు గురైన తరువాత పొంగులేటి స్వరం మరింత పెరిగింది. ఏ పార్టీలో చేరతారనే క్లారిటీ ఇవ్వకపోవడంతో ఆయన వెంట నడిచే నేతల్లో కొంత అసహనం పెరిగిం.ఆలస్యం అమృత విషమని ఆయన అనుయాయులు ఖరాఖండిగా తేల్చి చెబుతున్నా...అయిదు నెలల అమూల్యమైన కాలం గడిచిపోయింది. గతంలో ఉన్న ఆసక్తిని ఇప్పుడు కనపర్చడం లేదు. పార్టీ మారినప్పుడు చూద్దాంలే అన్న ధోరణి కనబరుస్తున్నారు ఆయన వెన్నంటి ఉండే అనుచరులు. ఖమ్మంలో ఆదివారం జరగనున్న ఆత్మీయ సమ్మేళనం పట్ల సర్వత్రా ఆసక్తి నెలకొంది.పార్టీ చేరిక తేల్చకపోయినా... ఖమ్మం నియోజకవర్గం నుంచి బరిలో నిలిచే అంశంలో అయినా బరాబర్ గా తేలుస్తారా...అన్న ఆసక్తి ప్రస్తుతం నెలకొంది. ఇప్పటికే పలు నియోజకవర్గాలలో పొంగులేటి తన అభ్యర్థులను ప్రకటించారు. జనరల్ స్థానాల విషయంలో ఎందుకు తేల్చుకోలేకపోతున్నారని ఆయన ప్రత్యర్థులు ప్రశ్నిస్తున్నారు.పొంగులేటి ఆత్మీయ సమావేశంపై అన్ని పార్టీలు దృష్టి కేంద్రీకరించారు.ఖమ్మంలో పోటీపై తేలుస్తారా...తేలిగ్గా తీసుకుంటారా అన్నది ఆదివారం తేలనుంది....

## మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ ఎమ్మెల్యే భూమా పై ఫైర్ అయిన మున్సిపల్ చైర్ పర్సన్

**నంద్యాల**

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్రజాస్వామిక, అహంకారపూరిత వ్యాఖ్యలు చేస్తూ పేద,బడుగు, బలహీన వర్గాల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యానించడం తగదని, ఎంతో దారుణమని చంద్ర బాబు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నమని మున్సిపల్ చైర్ పర్సన్ మా బన్నీసా పేర్కొన్నారు. పేదలకు ఇళ్లిస్తే సామాజిక అసమానత్వంమని,స్మశానాలతో పోల్చడం దురదృష్టకరం అన్నారు. చంద్ర బాబు నాయుడు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ శనివారం స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి గృహం నుండి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో శ్రీనివాస సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మా భన్నిసా మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తే సామాజిక అసమానత్వం వస్తుందని, పేదలకు పంపిణీ చేసే సెంటు స్థలాన్ని స్మశానాలతో పోల్చడం చంద్రబాబు నాయుడు దురహంకారానికి నిదర్శనం అన్నారు. చంద్ర బాబు వ్యాఖ్యలు ఇది ఎంతో దురదృష్టకరమన్నారు. చంద్రబాబు నాయుడు అహంకారపూరిత వ్యాఖ్యలు చేయడం తగదు అన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్




జగన్మోహన్ రెడ్డి పేదల సొంతింటి కల నెరవేరుస్తూ ఇళ్లస్థలాలను పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు మాటలు కుల అహంకారం పెత్తందారీ మనస్తత్వానికి ప్రతిక అని మండిపడ్డారు. పేదలకు అందించే ఒక సెంటు భూమి స్మశానంలా కనబడుతుందని చెప్పడం పేద, బడుగు, బహీన వర్గాలను కించపరిచినట్లే అన్నారు. పేదల కష్టాలు కలలు చంద్రబాబునాయుడు తెలుసుకోవాలన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వ లేక కుట్రలు, కుతంత్రాలు చేస్తూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల మనోభావాలను కించపరుస్తూ వ్యాఖ్యానించడం ఎంతో దారుణం అన్నారు. పేదల ఓటు బ్యాంకు కోసం రాజకీయాలు చేస్తూ, అధికారం వచ్చిన తర్వాత వారి సంక్షేమం పట్టించుకోకుండా అవమానించడం తగదన్నారు. రాబోవు కాలంలో పేద, బడుగు బలహీనవర్గాలు చంద్రబాబు నాయుడును అదే స్మశానంలో నిలబెడతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దృశ్య కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డాక్టర్ శశికళ రెడ్డి, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు, వైఎస్ఆర్సిపి నాయకులు, ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనార్టీ వర్గాల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఇంగ్లీషులోనూ ప్రాక్టికల్స్

**హైదరాబాద్,:**

లంగాణలోని ఇంటర్మీడియట్ విద్యలో సంస్కరణలకు బోర్డు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఈ విద్యాసంవత్సరం నుంచి ఇంగ్లిష్ సబ్జెక్టులోనూ ప్రాక్టికల్స్‌ను ప్రవేశ పెడుతున్నారు. ఇప్పటి వరకు ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సబ్జెక్టులకు మాత్రమే ప్రాక్టికల్స్ ఉండేవి. కొత్త విద్యాసంవత్సరం నుంచి ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకు ఇంగ్లిష్ ప్రాక్టికల్స్ అమలు చేయాలని ఇంటర్మీడియట్ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఇంగ్లిష్ రాతపరీక్షకు 80 మార్కులు, ప్రాక్టికల్స్‌కు 20 మార్కులు కేటాయించనున్నారు.కొత్త విద్యాసంవత్సరంలో పలు సంస్కరణలు అమలుచేయాలని గత నవంబరులో జరిగిన ఇంటర్ బోర్డు పాలకమండలి నిర్ణయించిన సంగతి తెలిసిందే. అందులో ఇంగ్లిషులో ప్రాక్టికల్స్ అమలు ఒకటి. విద్యార్థులు ఇంగ్లిష్‌లో మాట్లాడేలా తీర్చిదిద్దాలని, దానివల్ల ఉద్యోగావకాశాలు పెరుగుతాయని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రాక్టికల్స్‌కు సిలబస్ కూర్పుపై భాషా నిపుణులతో బోర్డు అధికారులు చేసిన కసరత్తు దాదాపు పూర్తి కావొచ్చింది. ప్రయోగ పరీక్షల్లో భాగంగా తరగతి గదిలో విద్యార్థులతో ఇంగ్లిష్‌లో మాట్లాడిస్తారు. దైనందిన జీవితంలో ఎదురయ్యే వివిధ సందర్భాలు చెప్పి.. ఇంగ్లిష్‌లో ఎలా మాట్లాడతారో పరీక్షిస్తారు. ఇందుకు సంబంధించిన నిపుణులు విధివిధానాలు రూపొంది స్తున్నారు. వాటికి సంబంధించిన పుస్తకాలనూ ముద్రించాలని భావి స్తున్నారు. పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులకు వైవా తరహాలోనే ఈ పరీక్ష ఉంటుందని ఒకరు వ్యాఖ్యానించారు. జూనియర్ కళాశాలల తరగతులు ప్రారంభమయ్యే నాటికి ప్రాక్టికల్స్‌పై ఇంటర్ బోర్డు స్పష్టత ఇవ్వనుందిఇంటర్‌లో సెకండ్ లాంగ్వేజ్ సబ్జెక్టులైన తెలుగు, సంస్కృతం, హిందీ తదితరాల సిలబస్ మార్చాల్చి ఉంది. అయితే ఈ విద్యాసంవత్సరంలో ఫస్టియర్, వచే ఏడాది(2024-25)లో సెకండియర్ పాఠ్యపుస్తకాలు మార్చాలని బోర్డు నిర్ణయించింది. నూతన జాతీయ విద్యావిధానంలో భాగంగా భాషా విధానం మారింది. దానిపై జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి(ఎన్‌సీఈఆర్‌టీ) కసరత్తు చేస్తోంది. వచ్చే విద్యాసంవత్సరం లాంగ్వేజ్ సబ్జెక్టులకు కొత్త సిలబస్ రావొచ్చని అంచనాకు వచ్చిన అధికారులు ఈ ఏడాది ఇక్కడ మార్పు చేస్తే ఇబ్బంది అవుతుందని బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్‌కు సూచించినట్లు సమాచారం. దీంతో ప్రస్తుతానికి సెకండ్ లాంగ్వేజ్‌ను పాత సిలబస్ ప్రకారమే బోధించనున్నారు.ఇంటర్ బోర్డు ఇప్పటివరకూ ఎంఈసీ, సీఈసీ గ్రూపులకు ఒకే స్థాయి గణితాన్ని అమలుచేస్తూ వస్తోంది. మరీ ఎక్కువ స్థాయి గణితం సీఈసీ విద్యార్థులకు అవసరం లేదని భావించిన బోర్డు.. కొత్త విద్యాసంవత్సరం నుంచి మార్చాలని గతంలో నిర్ణయించింది. కామర్స్ విద్యార్థులకు అవసరమైన మేరకు సిలబస్ ఉంచి.. కొన్ని మార్పులతో ప్రత్యేకంగా గణితం సబ్జెక్టు తీసుకురావాలని నిర్ణయించారు. అది కూడా ఈసారి అమల్లోకి రావడం లేదు. ప్రత్యేకంగా సీఈఏ (కామర్స్, ఎకనామిక్స్, అకౌంటింగ్) గ్రూపును తీసుకురావాలని నిర్ణయించినా.. అది కూడా ఈ విద్యాసంవత్సరం అమలుకావడం లేదు.

# భార్య 3 వపెళ్లి... రెండో భర్త హత్య

**మంచిర్యాల:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో పట్టపగలే కొందరు దుండగులు మహిళను నరికి చంపిన కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. దళిత బస్తీ కింద ఇచ్చిన మూడు ఎకరాల భూమి విషయంలోనే మహిళను హత్య చేసినట్లు పోలీసులు తేల్చారు. ఆ మహిళను చంపింది రెండో భర్త, మామ, మరిదేనని గుర్తించారు. ఆమెను హత్య చేసిన ఆ ముగ్గురూ కోటపల్లి పోలీస్ స్టేషన్ లో లొంగిపోయారు.మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఓ మహిళ దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో బైక్ పై వచ్చిన ముగ్గురు వ్యక్తులు మహిళపై దాడి చేసి చంపేశారు. అందరూ చూస్తుండగానే మహిళపై కత్తులతో దాడి చేశారు. ఆ ముగ్గురు వ్యక్తులు టీఎస్-19-ఇ-7695 బైక్ పై వచ్చి కత్తులతో నరికి హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. మృతి చెందిన మహిళను రాజీవ్ నగర్ కాలనీకి చెందిన స్వప్న శ్రీ గా పోలీసులు తేల్చారు. బైక్ నంబర్ ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టారు. స్వప్నశ్రీ మొదటి భర్త చనిపోవడంతో వేల్పుల మధు అనే వ్యక్తిని రెండో పెళ్లి చేసుకుంది. కోటపల్లి మండలం వెంచపల్లిలో దళితబస్తీ కింద స్వప్న పేరుతో మూడెకరాల భూమి వచ్చింది. రెండో భర్తతో మనస్పర్ధలు వచ్చి స్వప్న వేరే వ్యక్తితో మంచిర్యాలలో ఉంటోంది. తన పైరవీ వల్లే భూమి వచ్చిందని తన భూమి తనకు కావాలంటూ స్వప్నపై రెండో భర్త మధు ఒత్తిడి తెచ్చాడు. రెండో భర్త మధు, స్వప్న శ్రీ మధ్య భూమి విషయంలో కొంత కాలంగా వివాదం నడుస్తోంది.ఈ భూవివాదంపై పెద్దలను పిలిచి పంచాయితీ పెట్టించారు. మూడు నెలల్లో మూడు లక్షలు కడితే సగం భూమిని మధుకు రాసివ్వాలని పెద్దలు చెప్పి ఒప్పించారు. అప్పుడు సరేనన్న మధు.. ఆ తర్వాత మాట మారుస్తూ తనకే మొత్తం భూమి కావాలని స్వప్న శ్రీపై ఒత్తిడి తెచ్చాడు. రెండు లక్షలు, రైతు బంధు కింద వచ్చింది మరో లక్ష కడతానని చెప్పాడు. దానికి స్వప్న శ్రీ ససేమిరా అన్నది. దీంతో స్వప్నశ్రీపై మధు కక్ష పెంచుకుని అదను కోసం చూశాడు. ఇవాళ శుక్రవారం మధ్యాహ్నం రోడ్డుపై స్వప్న ఒంటరిగా చిక్కించుకుని మరో ఇద్దరితో కలిసి మధు స్వప్నను కిరాతకంగా కత్తులతో నరికి చంపాడు. తీవ్ర రక్తస్రావంతో స్వప్న ప్రాణాలు కోల్పోయింది. మధు, అతని సోదరుడు, తండ్రి ముగ్గురు కలిసి స్వప్నశ్రీని హత్య చేసినట్లు మృతురాలి మూడో భర్త ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారిస్తున్నారు. స్వప్న మృతదేహాన్ని మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు కేసులో పురోగతి సాధించారు. హత్య చేసిన వారు నేరుగా వెళ్లి కోటపల్లి పోలీస్ స్టేషన్ లో లొంగిపోయినట్లు సమాచారం. ఇక మూడో భర్తను సైతం మంచిర్యాల పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# జీవో 111 రద్దు సాధ్యమేనా

**హైదరాబాద్:**

హైదరాబాద్ అభివృద్ధికి ప్రతిబంధకంగా ఉన్న జీవో నెంబర్ 111ను రద్దు చేయాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించింది. వెంటనే హైదరాబాద్ చుట్టూ మరో నగరం వెలుస్తుందని ప్రచారం ప్రారంభమయింది. అయితే గత ఏడాది ఏప్రిల్‌లోజరిగిన కేబినెట్ భేటీలోనూ జీవో నెంబర్ 111ను రద్దు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అప్పుడు నిర్ణయం తీసుకుంటే.. ఇప్పుడు ఎందుకు మళ్లీ రద్దు చేయాల్సి వచ్చింది ? అప్పుడు రద్దు చేయలేకపోతే ఇప్పుడు ఎలా చేస్తారు ? ఇది చాలా మందికి వస్తున్న సందేహం. నిజానికి ఈ జీవో రద్దు సుప్రీంకోర్టు దగ్గర ఉందని నిపుణులు చెబుతున్నారు. గండిపేట, హిమాయత్ సాగర్ జంట జలాశయాల పరిరక్షణ కోసం జీవో నెంబర్ 111ని జారీ చేశారు. ఈ జలాశయాల చుట్టూ పది కిలోమీటర్ల పరిధిలో కాలుష్యం కారక పరిశ్రమలు, భారీ హోటళ్లు, నివాస కాలనీలు, ఇతర కాలుష్య కారక నిర్మాణాలపై నిషేధం విధిస్తూ 1994లో తొలుత జీవో నం. 192ను తీసుకొచ్చింది. దీనికి కొన్ని సవరణలు చేస్తూ 1996 మార్చి 8న అప్పటి ప్రభుత్వం జీవో 111ను తెచ్చింది. ఈ రెండు జలాశయాల పరిరక్షణ కోసం కొన్ని ఆంక్షలను అమలు చేస్తున్నారు. మొత్తం 84 గ్రామాలు దీని పరిధిలో ఉన్నాయి. క్యాచ్మెంట్ పరిధిలో వేసే లే అవుట్లలో 60శాతం ఓపెన్ స్థలాలు, రోడ్లకు వదలాలి. అక్కడ వినియోగించే భూమిలో 90శాతం కన్జర్వేషన్ కోసం కేటాయించాలి. అప్పట్లో హైదరాబాద్‌కు గండిపేట , హిమాయత్ సాగర్ జలాలే కీలకం. అందుకే వాటి పరిరక్షణకు జీవో తెచ్చారు. కృష్ణా, గోదావరి జలాలు అందుబాటులోకి రావడంతో గండిపేట , హిమాయత్ సాగర్ జంట జలాశయాలపై ఆధారపడడం తగ్గిందని ప్రభుత్వంచెబుతోంది. అందువల్ల జీవో 111ని ఎత్తివేయాలని ప్రజలు కోరుతున్నారు. గండిపేట, హిమాయత్ సాగర్ జలాశయాల చుట్టూ ఆంక్షల కారణంగా.. ఆ ప్రాంతాల్లో పెద్దగా అభివృద్ధి జరగడం లేదు. మిగతా ప్రాంతాలతో పోల్చితే భూముల ధరలు కూడా తక్కువగానే ఉన్నాయి. 111 జీవోను రద్దు చేస్తే తమ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని.. భూముల ధరలు కూడా పెరుగుతాయని అంటున్నారు. చాలా కాలంగా ఈ డిమాండ్ ఉంది. జీవో నెంబర్ 111 పరిధిలోని గ్రామాల పాలకవర్గాలు జీవోను రద్దు చేయాలని కోరుతూ.. గతంలో పలుమార్లు తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపించాయి. కేసీఆర్ ముఖ్యమంత్రి కాకముందే ఎన్నికల ప్రచారంలో 111 జీవోని రద్దు చేస్తామని చెబుతూ వస్తున్నారు. అధికారంలోకి వచ్చాక 2016లో ఐఏఎస్ లు ఎస్పీ సింగ్ ,ఎస్కే జోషి, దాన కిషోర్ లతో ఓ కమిటీ ఏర్పాటు చేశారు. కానీ ఏమీ తేల్చలేకపోయారు. 2018 మార్చి 11న ఎన్నికల సందర్భంగా 111 జీవోను ఎత్తేస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. అయితే.. 1999లోనే పరిశ్రమ ఏర్పాటుకు ఓ వ్యక్తి ప్రయత్నిస్తే.. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సుప్రీం కోర్టు వరకు వెళ్లింది. అప్పుడే ప్రికాషనరీ ప్రిన్సిపుల్ కింద డివిజన్ బెంచ్ చాలా స్పష్టమైన తీర్పునిచ్చింది. 111 జీవోని ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం తనకు అనుకూలమైన వారికి మేలు చేసేలా చేయరాదని తెలిపింది. కేవలం తాగునీటి ఎద్దటి తీరిందని రద్దు చేసే అవకాశాలు లేవని. ఇంకా చాలా అంశాలు చూడాల్సి ఉందని నిపుణులు చెబుతున్నారు.ఈ జీవో పరిధిలో దాదాపు 538 చదరపు కిలోమీటర్ల భూమి ఉంది. ఈ జీవో తీసేస్తే దాదాపు లక్షా 32 వేల ఎకరాల భూమి అందుబాటులోకి వస్తుందని ఒక అంచనా. ఈ భూమిలో ప్రభుత్వానికి చెందినదే 18 వేల ఎకరాలకు పైగా ఉంది. దీంతో హైదరాబాద్ విస్తరణ అవకాశం బాగా పెరుగుతుంది. ఇక ప్రైవేటు భూముల్లో జరిగే రియల్ ఎస్టేట్ వ్యాపారం గురించి చెప్పాల్సిన పని లేదు. కానీ కేసీఆర్ రెండు సార్లు కేబినెట్ సమావేశం లోన నిర్ణయించారంటేనే.. రద్దు సాధ్యం కాదని అర్థమని.. ఎక్కువ మంది నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# కవితక్క..పార్లమెంటా... అసెంబ్లీకా

**నిజామాబాద్:**



నిజామాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి పెద్ద దిక్కు ఎమ్మెల్సీ కవిత. ఆమె నాయకత్వంలో జిల్లాలో టీఆర్ఎస్ పార్టీకి గత రెండు ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ మంచి ఫలితాలు వచ్చాయి. 2018 ఎన్నికల్లో ఎమ్మెల్సీ కవిత కీలక పాత్ర పోషించారు. మంచి రిజల్ట్ రావటంలో కవిత కృషిచేశారని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు చెబుతారు. కవితపై లిక్కర్ స్కాం ఆరోపణలు రావటంతో జిల్లాకు ఆ మధ్య రావటం తగ్గించారు కవిత. ఇటీవల పార్లమెంట్ పరిధిలో కవిత పర్యటనలు ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో జోష్ నింపుతున్నాయి. ఇటీవల జగిత్యాల పర్యటన, నిజామాబాద్ పర్యటనలతో క్యాడర్ ఉత్సాహంతో ఉంది. నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీకి కీ రోల్ పోషిస్తున్నారు కవిత. పార్టీ బలోపేతానికి తొలి నాళ్ల నుంచి కవిత ఎంతో చేశారు. ఇక రాబోయే ఎన్నికల్లో కవిత ఎంపీగానా లేక ఎమ్మెల్యేగా పోటీ చేస్తారా అన్నచర్చ జిల్లా బీఆర్ఎస్ సర్కిల్ లో జోరుగా సాగుతోంది. ఆ మధ్య కవిత అసెంబ్లీ నుంచి పోటీ చేస్తారన్న ప్రచారం జరిగింది. కానీ కవిత ఇటీవలి కాలంలో అటు జగిత్యాలలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొనటం... ఇటు నిజామాబాద్ లో పలు కార్యక్రమాల్లో కవిత పాల్గొనటంతో ఇక మళ్లీ ఎంపీగానే పోటీ చేస్తారన్న చర్చకూడా జరుగుతోంది. అయితే పసుపు బోర్డు హామీతో గత ఎన్నికల్లో ఎంపీగా గెలిచిన అరవింద్ ఆ హామీ నెరవేర్చలేదు. అరవింద్ హామీ ఏమైందన్నదానిపై ఇటీవల జిల్లాలో పసుపు రంగు ఫ్లెక్సీలతో పసుపు బోర్డు ఏమైంది ఎంపీగారు అని ఫ్లెక్సీలు వెలిశాయి.గత ఎన్నికల్లో కవిత ఓట్లు ఏ మాత్రం తగ్గలేదు. 2014 పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన మాదిరే గత పార్లమెంట్ ఎన్నికల్లో కూడా వచ్చాయి. అయితే 175 మంది నిజామాబాద్ ఎంపీ స్థానానికి పోటీ చేశారు. ఇందులో 150 మందికి పైగా పసుపు బోర్డు కోసం రైతులు పోటీ చేశారు. దీంతో కొన్ని ఓట్లు కవితకు మైనస్ అయ్యాయ్. కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ అంతగా పట్టించుకోలేరన్న వాదన ఉంది. కొంత కాంగ్రెస్ ఓట్లు చీలటంతో అరవింద్ కు ప్లస్ గా మారిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కవిత ఎంపీగా ఉన్నప్పుడు నిజామాబాద్ జిల్లాలో అనేక కార్యక్రమాలు చేశారు. బీడీ కార్మికులకు ఫించన్ ఇప్పించటంతో... సెంట్రల్ ఫండ్స్ నుంచి వికలాంగులకు బ్యాటరీ వెహికిల్స్ ప్రొవైడ్ చేయటం, ఆశా వర్కర్లకు జీతాలు పెంచటంలో కవిత కృషి ఉందని... లక్కంపల్లి సెజ్ కంపెనీలను తీసుకొచ్చారని చెప్పుకుంటారు. పసుపు బోర్డు కోసం కవిత ఎంతో కృషి చేశారు. మహిళల్లో కవితకు మంచి ఆదరణ ఉంది. ఈ పరిస్థితుల్లో కవిత వచ్చే ఎన్నికల్లో తిరిగి పార్లమెంట్ కు పోటీ చేస్తారన్న ప్రచారం జోరందుకుంది. అటు ఎంపీ అరవింద్ కు కూడా కవిత సవాల్ విసిరారు. అరవింద్ ఎక్కడ పోటీ చేసినా వెంటబడి మరీ ఓడిస్తానని ప్రెస్ మీట్ లో కుండబద్దలు కొట్టారు ఎమ్మెల్సీ కవిత. మరోవైపు పసుపు బోర్డు హామీ నేరవేర్చటంలో ఎంపీ అరవింద్ విఫలమయ్యారన్న భావన ఆర్మూర్, బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల్ నియోజకవర్గాల పసుపు రైతుల్లో ఉంది. ఈ క్రమంలో ఆ నియోజకవర్గాల ప్రజలు ఇప్పుడు మళ్లీ కవిత వైపే మొగ్గుచూపుతున్నారన్న ప్రచారం ఉంది. టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ గా దేశ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వడంతో ఎమ్మెల్సీ కవిత పాత్రను దేశ రాజకీయాల్లో వినియోగించుకోవాలని సీఎం కేసీఆర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో ఎంపీగా చేసిన అనుభవం కవిత సొంతం. వివిధ పార్టీ నాయకలకులతో కవితకు మంచి సంబంధాలున్నాయి. దీంతో సీఎం కేసీఆర్ కూడా కవితను ఎంపీగా మరోసారి పార్లమెంట్ కే పంపేందుకే మొగ్గుచూపుతన్నట్లు తెలుస్తోంది. అయితే జిల్లా బీఆర్ఎస్ శ్రేణులు మాత్రం కవిత ఎంపీగా పోటీ చేసినా ఎమ్మెల్యేగా పోటీ చేసినా... తాము భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# మినీ తిరుమలగా కరీంనగర్

**టీటీడీ శ్రీవెంకటేశ్వర ఆలయ నిర్మాణానికి సర్వం సిద్ధం**

**ఈనెల 22న భూకర్షణ, 31న భూమిపూజ, సంవత్సరన్నరలో పూర్తి**

**క్రుషి చేసిన సీఎం కేసీఆర్కు, టీటీడీకి ధన్యవాదాలు**

**- మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్**

సర్వమత సౌభాతృత్వానికి తెలంగాణను ప్రతీకగా నిలిపారు సీఎం కేసీఆర్ అని, కరీంనగర్ పట్టణంలో కళియుగ ప్రత్యక్ష దైవం శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించాలని సంకల్పించారన్నారు రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్. ఈరోజు కరీంనగర్లోని పద్మ నగర్లో 10 ఎకరాల్లో 20 కోట్లతో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు నిర్మించే ఆలయ ప్రాంతంలో పర్యటించి రేపటి పూజా కార్యక్రమాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ రాష్ట్రానికి ఒక ఆలయాన్ని మాత్రమే టీటీడీ సాధారణంగా నిర్మిస్తుందని మన రాజదాని జూబ్లీహిల్స్ లో ఇప్పటికే టీటీడీ ఆలయాన్ని నిర్మించిందని, ఐతే ముఖ్యమంత్రి ద్రుష్టికి కరీంనగర్లో సైతం శ్రీవారి ఆలయం కావాలని తనతో పాటు మాజీ ఎంపీ బి.వినోద్ కుమార్, తెలంగాణ టీటీడీ అడ్వైజరీ బోర్డ్ ఛైర్మన్ బాస్కర్ రావ్ ల కోరిక మేరకు సీఎం కేసీఆర్ గారు టీటీడీకి లేఖ రాసారని, దానికి స్పందిస్తూ టీటీడీ బోర్డులో ఆలయ నిర్మాణానికి అనుమతులిస్తూ స్థలం కేటాయిం చాల్సిందిగా కోరిన వెంటనే కరీంనగర్లో 10 ఎకరాలను కేటాయించారన్నారు మంత్రి గంగుల. కరీంనగర్ శ్రీవారి ఆలయానికి 30 నుండి 40 కోట్లు ఖర్చు ఔతుందని ప్రాథమిక అంచనాలున్నాయని, ఇందులో టీటీడీ ఖర్చు 20 కోట్లు పోను మిగతా నిధుల్ని భక్తుల సహకారంతో సమకూరుస్తామన్నారు. ఈ మేరకు టీటీడీ బోర్డు అనుమతించిన నేపథ్యంలో ఈనెల 31న భూమిపూజ ప్రారంభించుకొని సంవత్సరంన్నరలో ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు మంత్రి గంగుల. ఈ మేరకు శుక్రవారం రోజున తిరుమలలో టీటీడీ అధికారులతో పాటు ఛైర్మన్లతో సమావేశమయ్యామన్నారు. సంపూర్ణంగా తిరుమల మాధిరిగా పూజలతో సహా ఉండే ఆలయంలో రాతి కట్టడంతో గర్బగుడి ముప్పావు ఎకరంలో నిర్మితమౌతుందని, దానికి తూర్పున భావి, ఎడమ పక్కన కోనేరు, మండపాలు, ప్రాకారాలు తదితర నిర్మాణాలు చేపడతామని, స్వామి వారితో పాటు భూదేవీ, శ్రీదేవీ సమేత ఆలయాన్ని నిర్మిస్తామన్నారు మంత్రి. ఈ నిర్మాణానికి టీటీడీ నోడల్ అధికారిని నియమించారన్నారు.

వైఖానస ఆగమ శాస్త్ర పద్దతుల ప్రకారం కరీంనగర్ టీటీడీ ఆలయాన్ని నిర్మిస్తున్నామని, ఇది తిరుమలలో జరిగే కైంకర్యాల ప్రకారం ఉంటుందన్నారు. ఈనెల 22న తిరుమల ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితుల చేతుల మీదుగా మూలవిరాట్టు ఉండే ప్రాంతంలో భూకర్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, 31న ఉదయం 7.20 గంటలకు టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తదితరుల సమక్షంలో భూమిపూజ నిర్వహిస్తామని, అదే రోజున సాయంత్రం శ్రీనివాస కళ్యాణం నిర్వహిస్తామన్నారు, ఈవేడుకలకు ప్రత్యేకంగా మూడు గజరాజులు తరలివస్తున్నాయని, ఈ వేడుకల్లో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు మంత్రి గంగుల కమలాకర్.ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు టీటీడీ జేఏవో వీరబ్రహ్మయ్య, ఈఈ, స్థానిక అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

**వరంగల్:**

జనగామ జిల్లా తరిగొప్పుల మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశంలో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పార్టీలో అక్కడక్కడ కొన్ని కొండెంగలు, చీడపురుగులు ఉన్నాయని.. వాటి కాళ్లు, చేతులు విరిచేస్తానని సీఎం చెప్పారని అన్నారు. పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ స్వయంగా ముత్తిరెడ్డి పనితీరు బాగుందంటూ ప్రశంసించారని, బాగా పని చేయాలని దీవించారని అన్నారు. ఫామ్ హౌస్ లో కూర్చొని రాజకీయం చేస్తెనో, తెల్ల బట్టలు వేసి మందు తాగితేనో ప్రజాక్షేత్రంలో నడవదు అన్నారు. ప్రజల మధ్యలో తిరిగి, వారి సమస్యలు తెలుసుకుని ప్రజల పక్షాన నిల్చున్న వాళ్లనే ప్రజలు ఆదరిస్తారని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి అన్నారు. జనగామలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని భూస్థాపితం చేసి టీఆర్ఎస్ పార్టీని మళ్ళీ నిలబెట్టి 34 వేల మెజారిటీతో గెలిపించుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ కు గిఫ్ట్ ఇచ్చామన్నారు. నీచమైన రాజకీయాలు చేసిన వారిని ముఖ్యమంత్రి కేసీఆర్ సపోర్ట్ చేయరని జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ప్రజా క్షేత్రంలోనే ఉంటాడు, ప్రజల మధ్యనే ఉంటారని ముఖ్యమంత్రి కేసీఆర్ దగ్గర రిపోర్ట్ ఉందన్నారు. మంత్రులందరి ముందే యాదన్న నీకు ప్రజాక్షేత్రంలో బ్రహ్మాండంగా ఉందని, మరింత మెరుగుపరచుకోమని సీఎం అన్నారు. ఎక్కడో ఉన్న నియోజకవర్గాన్ని ఈ స్థాయికి తీసుకొచ్చుకున్నాం అన్నారు. ముందుకుపో అని స్వయంగా సీఎం కేసీఆర్ అన్నారని ముత్తిరెడ్డి చెప్పారు. పార్టీలో అక్కడక్కడ మోపైన కోతులు, కొండెంగల మెడలను వంచేస్తాయని సీఎం కేసీఆర్ అన్నారని, ఎమ్మెల్యేను కాదని ఎవరు ఏమీ చేయడానికి లేదని సీఎం చెప్పారని గుర్తుచేశారు.జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డిపై ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది. ఆయన కుమార్తె తుల్జా భవాని రెడ్డి ఈ కేసు పెట్టడం సంచలనంగా మారింది. సిద్దిపేట జిల్లా చేర్యాలలో తన సంతకాన్ని ఫోర్జరీ చేసి, ఎకరా ఇరవై గుంటల భూమిని తన పేరు మీద తీకుసున్నారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎప్పటి నుంచో ఈ భూమిపై తీవ్ర వివాదం నడుస్తోంది. చెరువు భూమిని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కబ్జా చేశారంటూ విపక్షాల ఆరోపించాయి. అంతేకాకుండా పెద్ద ఎత్తున ఆందోళనలు కూడా నిర్వహించాయి. అయితే ఇదే విషయమై తాజాగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి కుమార్తె తుల్జా భవాని రెడ్డి ఫిర్యాదు చేయడంతో ఈ భూవివాదం మరోసారి తెరపైకి వచ్చింది.

# బీజేపీ కి అధికారం ఖాయం

**ఖమ్మం**

రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీ అధికారంలో రాబోతుందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు అన్నారు.ఖమ్మం నగరంలోని శ్రీ శ్రీ శ్రీ హోటల్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగు తుందని, రాష్ట్రంలో యూనివర్సిటీలన్నీ నిరుద్యోగ కేంద్రాలుగా మారాయన్నారు.నోటిఫికేషన్ పేరుతో ఆరు నెలల గా 8 నోటిఫికేషన్లు వేశారు కానీ పేపర్ లీకేజీ పేరుతో తెలంగాణ ప్రభుత్వం నాలుగు నోటిఫికేషన్లు రద్దు చేసిందన్నారు. తెలంగాణ ఏర్పడింది నీళ్లు, నిధులు, నియమకాలు, కోసం కానీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని,నిరుద్యోగులకు బరోసా కల్పిస్తూ మూడు డిపాండ్లతో బీజేపీ పార్టీ మార్చి తీసుకోవడం జరిగిందని,ఈనెల 27న ఉమ్మడి ఖమ్మం జిల్లా నిరుద్యోగ మార్చిన నిర్వహిం చబోతున్నామని,ఈనెల 27 న నిరుద్యోగ మార్చ్ లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, గరికపాటి మోహన్ రావు, పొంగిలేటి సుధాకర్ రెడ్డి పాల్గొంటారని,ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ను బర్తరఫ్ చేయాలని,సెట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి...పేపర్ లీకేజ్ వల్ల నష్టపోయిన నిరుద్యోగులకు పరిహారంగా లక్ష రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

# 500 ఫోన్ లను రికవరీ చేసాం

**చిత్తూరు**

చిత్తూరు జిల్లా కేంద్రంలోని పోలీస్ గెస్ట్ హౌస్ లో ఎస్పీ రిశాంత్ రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. భారీ ఎత్తున చోరీకి గురైన సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని ఆయన వివరాలు వెల్లడించారు. ఒక బాధిరురాలి ఫిర్యాదు అందిన నాలుగు గంటల్లోపే మొబైల్ ఫోన్ రికవరీ చేసామని అన్నారు.
ఇతర రాష్ట్రాల జిల్లాల నుండి రికవరీ చేసి బాధ్యతలకు అందజేశాం జమ్మూ కాశ్మీర్ రాజస్థాన్ ఢిల్లీ కేరళ బీహార్ వంటి రాష్ట్రాల నుండి మొబైల్ ఫోన్లు రికవరీ బాధ్యతల ఫోన్లను రికవరీ చేసి ఇవ్వడంతో ఆనందం వ్యక్తం చేసిన బాధ్యతలు ఇతర రాష్ట్రాలు మరియు జిల్లాల నుండి ఫిర్యాదు చేస్తున్న బాధ్యతలు చాట్ బోట్ సేవలతో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న ప్రజలకు సేవలు మరింత సులువుగా ఉంటుందన్నారు. జీవనశైలిలో మొబైల్ వినియోగం ఎక్కువగా అయ్యి మనలో ఒకటిగా మారిపోయిన మొబైల్ ఫోన్లు ఎటువంటి కంప్లీట్ లేకుండా పోలీస్ స్టేషన్ కు వెళ్లకుండా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయకుండా ఇంట్లో కూర్చుని చిత్తూరు పోలీసు వారి చాట్ బాట్ ల ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ను మరల పొందవచ్చునని తెలిపారు 500 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేయడం సంతోషంగా ఉందని ఎస్పీ అన్నారు. విచారణలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులకు రివార్డులు అందజేశారు. బాధితులకు సెల్ ఫోన్లు అందజేశారు.

# రక్త దాతలు ప్రాణదాతలే

**ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాలు**

**ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు ఇడిగా బసవరాజ్**

**కౌతాళం**

మండలం పరిధిలో రక్త దాతలు ప్రాణదాతలే అని ప్రతి నీటి చుక్క ఎంత అవసరమో ప్రతి రక్తపు బొట్టు కూడా అంతే అవసరం చాలా మంది రక్త దాతలు ప్రాణదాతలుగ మిగిలారని వారి సహనం అభిమానం, వారి సేవలు అమోగమని ఎన్టీఆర్ సేవా సంఘం అభిమానులు మరియు నాయకులు ఈడిగ బసవరాజు పేర్కొన్నారు. శనివారం కృష్ణ అవధూత ఆశ్రమంలో ఏర్పాట్లు చేసిన రక్తదాన శిబిరం ప్రాంగణంలో ఎన్టీఆర్ జన్మదిన శుభ సందర్భంగా అక్షయ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో ఎన్టీఆర్ సేవ సమితి ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి తమ వంతు సేవలు అందించడానికి అక్షయ బ్లడ్ వారి సహాకారులతో అభిమానులు అందించారు. వారి అభిమానానికి మరువలేమని పేర్కొన్నారు. అనంతరం రక్తదాతలు ఇచ్చిన వారిని శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా అభిమానుల మధ్య కేకును కట్ చేసి ఎన్టీఆర్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డాక్టర్ గంగాధర్ మాట్లాడుతూ జిల్లాలో 180 మంది పిల్లలు తలెసేమియాతో వ్యాది తో బాధపడుతున్నారని వారికి ఎన్టీఆర్ సేవ సమితి నుంచి సహాయ సహకారాలు అందించినందుకు ముందుగా కృతజ్ఞతలు తెలుపుతున్నారని తెలిపారు. బాధపడుతున్న వారికి 25 నుంచి 30 రోజుల్లో బ్లేడ్ ను మార్పిడి వారికి ఎంతో మేలు జరుగుతుందని తమ వంతు సహకారంతో నెలకు 80 నుంచి 100 వరకు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈడిగ నాగరాజ్ గౌడ్, మరియు ఉమేష్ మరియు యూసుఫ్, మాట్లాడుతూ తల సేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి తమ వంతుగా బ్లడ్ ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని అభిమానుల మధ్య ఎన్టీఆర్ శుభాకాంక్షలు తెలియజేయడం సంతోషంగా ఉందని తెలిపారు. దాదాపు 30 నుంచి 35 మంది అభిమానులు బ్లడ్ ఇవ్వడం ఆనందకర విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి శ్రీకాంత్ మరియు ఇన్చార్జ్ సురేష్ మరియు విజయ్ అభిమానులు జనార్ధన్, ముకయ్య గౌడ్ ,రమేష్ వీరేష్ తదితరులు అభిమానులు ఉన్నారు పాల్గొన్నారు.

# పత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను అమలు చేయాలి

**జగిత్యాల,**

పారిశుద్ధ్య కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అధికారులను ఆదేశించారు.ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా శనివారం జగిత్యాల రూరల్ మండలం చలిగల్ గ్రామ పంచాయతిని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్ల పరిశుభ్రత, డ్రైనేజి పూడిక తీత పనులు, మురికి కాల్వలలోని దోమల నివారణ, మరియు పిచ్చి మొక్కల నివారించుటకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీలోని ఎస్.ఎస్.జి. మహిళలు, అంగన్ వాడి మహిళలు, ఆశా వర్కర్లతో, గ్రామ పెద్దలతో సమన్వయం చేసుకొని గ్రామ పంచాయతి అభివృద్ధికి సహకరించి గ్రామ పంచాయతి పరిశుభ్రతలో భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు. ప్రతీ ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్ల పరిసరాల పరిశుభ్రతతో పాటు గ్రామా పరిశుభ్రత కూడా సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. చెత్త వేసేటప్పుడు తడి చెత్త, పొడి చెత్త రెండు వేరు వేరుగా గా చేసి ట్రాక్టర్ లో వేయాలని, అలాగే ప్రతీ ఇంటి వద్ద ఇంకుడు గుంటలు నిర్మించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆశా వర్కర్లు, అంగన్ వాడీ మహిళలతో, ఏ.ఎన్.ఎం.లతో సిజేరియన్ లేకుండా గర్భిణిలకు సాధారణ డెలివరీలు అయ్యే విధంగా ప్రోత్సహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అదే విధంగా కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు చేయించుకున్న వారు విధిగా కళ్ళజోడు వాడాలని కలెక్టర్ సూచించారు. ఎండ ఎక్కువగా ఉన్నందున వృద్దులు, చిన్న పిల్లలు బయట తిరగకూడదని, వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధించిన జిల్లా అధికారులు వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జూన్ 24 న జగన్నాథ రథయాత్ర

**గూడూరు**

ఇస్కాన్ నెల్లూరు వారి ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలో జూన్ 24వ తేదీ 9వ జగన్నాథ రథయాత్ర నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఇస్కాన్ ప్రతినిధి సుఖదేవ్ స్వామి కోరారు.
గూడూరు పట్టణంలోని సొసైటీ లో ఉన్న ఇస్కాన్ కార్యాలయంలో ఇస్కాన్ ప్రతినిధులు జగన్నాథ రథయాత్ర ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు సుఖదేవ్ స్వామి మాట్లాడుతూ గూడూరు పట్టణంలో గత ఎనిమిది సంవత్సరాలుగా జగన్నాథ రథయాత్ర వైభవంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈ సంవత్సరం జూన్ 24వ తేదీ శనివారం మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాలకు సొసైటీలోని నారాయణమ్మ దేవస్థానం నుండి జగన్నాథ రథయాత్ర ప్రారంభమవుతుందని ఈ కార్యక్రమానికి పలు రాష్ట్రాల నుండి ఇస్కాన్ ప్రతినిధులు హాజరవుతున్నారని వెల్లడించారు భక్తులందరూ రథయాత్రలో పాల్గొని స్వామివారి దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు ఈ సమావేశంలో బలబద్ర గోపదాన్ ,కట్టా మురళీకృష్ణ, రాజా పాల్గొన్నారు .

# 22న జగిత్యాల జిల్లా బంద్ సక్సెస్ చేయండి

**జగిత్యాల:**




ఆరుగాలం రైతన్నలు కష్టించిన పంటలను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల్లోకి పోతే మిల్లర్లు తాలు తప్ప పేరిట రైతులను దోపిడీ చేస్తున్నారని ప్రభుత్వ ఆదేశాలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయని దోపిడీని నిరసిస్తూ ఈ నెల 22న తలపెట్టిన జగిత్యాల బంద్ ను అన్ని వర్గాల ప్రజలు బంద్ కు సహాకరించి విజయవంతం చేయాలని జిల్లా రైతాంగం ప్రజలను కోరారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలంగాణ వ్యాప్తంగా రైతులు ఆరుగాలంఎన్నో వ్యయ ప్రమాసాలకు ఓర్చి చేతికి అందిన తర్వాత కూడా కొనుగోలుకేంద్రాల్లో తమ తాలు, తప్ప, తరుగు పేరిత పెడుతున్న ఇబ్బందులు అంతా ఇంతా కాదని ఆవేదన వ్యక్తం చేశారు. గతానికి నేటికీ నిబంధనలలో తేడా లేకపోయినా గతంకంటే నాణ్యమైన ధాన్యం అందిస్తున్నా తాలు తప్ప పేరుతో క్వింటాలుకు 5 నుంచి10, 8,9 కిలోలు అధిక తూకం వేస్తున్నటువంటి పరిస్థితి కొనుగోలు కేంద్రాల్లో కనిపిస్తోం దన్నారు. దీనిపై ఎన్ని నిరసనలు తెలిసినా ప్రభుత్వ యంత్రాంగం చేసే చర్యలు ప్రకటనల వరకే పరిమితపుతున్నాయని అన్నారు. ఆచరనలో పూర్తిగా విఫలం కావడంతో రైతులు ఆరుగాలం పండించిన కష్టాన్ని మిల్లర్లు సొమ్ము చేసుకుంటున్న పరిస్థితి నేడు ఉందన్నారు. గత్యంతరం లేని పరిస్థితిలో జగిత్యాల జిల్లా రైతాంగంతరుపున 22న సోమవారం రోజున జిల్లా బందుకు పిలుపునివ్వడంజరిగిందన్నారు. జగిత్యాల జిల్లా బంద్ కు అన్ని వర్గాలు స్వచ్చందంగా సంపూర్ణ మద్దతు పలికి ఈ బంద్ ను విజయవంతం చేయాలనిప్రభుత్వంపై ఒత్తిడి వచ్చేల రైతుల పోరాటానికి సహకరించాలని జగిత్యాల జిల్లా రైతాంగం కోరారు. ఇందులో జిల్లా రైతులు మ్యాకల మహేష్, కొట్టాల మోహన్ రెడ్డి, వేముల కరుణాకర్, క్యాతం సాయిరెడ్డి, సామి రెడ్డి, బుచ్చి రెడ్డి, బందెలా మల్లయ్య, మెక్కొండ రామి రెడ్డి, నర్సారెడ్డి, రాకేష్, అఖిల్, రమేష్ లు ఉన్నారు.

# ~ మయ పాలన పాటించని ఉద్యోగస్తులు

**పత్తికొండ**



రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారు బడుగు బలహీన వర్గాలకు పేద ప్రజలకు ఇంటి దగ్గరికి సేవలు అందించాలని గ్రామ సచివాలయ ఉద్యోగస్తులను నియమించారు . ప్రభుత్వ ఆదేశాలను ప్రభుత్వ అధికారులు, సచివాల ఉద్యోగస్తులు పాటించడం లేదని ప్రజలు నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి పత్తికొండ మండలం హోసూరు గ్రామ సచివాలయం 1లో ఉద్యోగస్తులు సమయపాలన పాటించడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. శనివారం గ్రామ సచివాలయంలో 11 :24 నిమిషాలు అయినా ఉద్యోగస్తులు రాకపోవడంతో సచివాలయం సేవలకు వచ్చిన ప్రజలు వెనుతిరిగారు. సచివాలయంలో డిజిటల్ , వెల్ఫేర్ ,అగ్రికల్చర్ ఆయా శాఖలకు చెందిన ఉద్యోగస్తులు ఉండాలి . వీఆర్ఓ, సర్వేయర్, ఏ ఎన్ ఎం ఉద్యోగస్తులు మాత్రమే ఉన్నారు. గత మూడు రోజుల నుంచి సంతకాల రిజిస్టర్ మూమెంట్ రిజిస్టర్ కనపడడం లేదని అక్కడ ఉన్న ఉద్యోగస్తులు ఆందోళన చెందుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సచివాలయాలు పర్యవేక్షించే అధికారులు నిర్లక్ష్యం వల్లే ఇలాంటి సంఘటనలు ఎదురవుతున్నాయని ప్రజలు వాబోతున్నారు ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సమయపాలన పాటించే విధంగా సచివాలయ ఉద్యోగస్తులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**జగిత్యాల:**



ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయంకు వచ్చిన రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు నిర్వహించాలని అన్నారు. శనివారం జగిత్యాల మండలం రూరల్ చలిగల్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్ల తీరు పరిశీలించారు.ఇప్పటి వరకూ ఎంత పంట కొనుగోలు చేశారు, ఇంకా ఎంత కొనాల్సి ఉంది... తదితర వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.కొనుగోలు కేంద్రానికి ధాన్యం ను తీసుకు వచ్చిన వెంటనే తేమ శాతం పరిశీలించి నిర్ణీత తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోళ్లు నిర్వహించాలని, ఒ. పి. యం. ఎస్ లో వివరాలు నమోదు చేయాలని అన్నారు. కొను గోలు కేంద్రాలలో హమాలీ లు కొరత లేకుండా చూడాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం ను వెంటనే లోడింగ్ రైస్ మిల్లులకు తరలించాలని చెప్పారు. తర్వాత ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని గ్రామం పంచాయతీ ల ప్రత్యేక పారిశుద్య కార్యక్రమంలో భాగంగా ఈరోజు చలిగల్ గ్రామం పంచాయతీలోని జరుగుతున్న పారిశుద్య పనులను ఆకస్మికంగా తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్ శ్రీమతి షేక్ యాస్మిన్ భాష.ఈ కార్యక్రమంలో సంబంధించిన జిల్లా అధికారులు వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కల్లు తాగిన మంత్రి ఎర్రబెల్లి

**జనగామ**

జనగామ జిల్లా కొడకండ్ల మండలం,లక్ష్మక్క పెల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని 'రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రారంభించారు. తరువాత మసీదు, సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ప్రతిష్ఠపాన కు భూమి పూజ చేసారు. తరువాత గౌడన్నలు ప్రేమతో పోసిన సురపానాకం (కల్లు) సేవించారు.
అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయి,డీసీసీబీ వైస్ చైర్మన్ కుందురు. వెంకటేశ్వర్ రెడ్డి జడ్పీటీసీ కెలోతు.సత్తెమ్మ,మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే.రామోజీ,సర్పంచ్, పుస్కురి.శోభా సంపత్ రావు,నిరుపేదలకు అపన్నహస్తం,యువకేరటం బిఆర్ఎస్ యువజన సంఘ జిల్లా ముఖ్య నాయకులు బబ్బూరి.శ్రీకాంత్ గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గోన్నారు.

## కూలీలతో మంత్రి ఎర్రెబెల్లి మాటామంతి

**జనగామ**

జనగామ జిల్లా కొడకండ్ల మండలం రామన్నగూడెం గ్రామంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రోడ్డు మార్గంలో వెళుతూ అవెన్యూ ప్లాంటేషన్లో సాసరింగ్ చేస్తున్న ఉపాధిహామీ కూలీలతో మాట్లాడారు. వారు పనిచేస్తున్న విధానాన్ని పరిశీలించి పనిచేస్తే ఎంత కూలి పడుతుందని వాళ్లని అడిగి తెలుసుకున్నారు. కూలీలు ఎక్కువ సమయం పనిచేయాలి ఎక్కువ వేతనం వచ్చే విధంగా చేయాలని సిబ్బందికి ఆదేశించారు.

## పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్

**జగిత్యాల**

జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని శాంతి నగర్ లో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సరియైన దృవపత్రాలు లేని సుమారు 90 ద్విచక్ర వాహనాలను,4 ట్రాలీ ఆటోలను పోలీసులు స్వాదీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు.
అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అనుమానిత వ్యక్తులు కాలనిలో తిరిగినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.
చట్టవ్యతిరేక పనులు ఎవరు చేసిన ఉపేక్షించేది లేదని అన్నారు.ఈ కార్డెన్ సెర్చ్ లో మెట్పల్లి డివిజన్ లోని ఇద్దరు సిఐలు, ఆరుగురు ఎస్సైలతో పాటు సుమారు 80 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులపై ఎమ్మెల్యే మండిపాటు

**దుబ్బాక**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం చౌదర్పల్లి నుండి చిట్టాపూర్ గ్రామపంచాయతీ వరకు నూతనంగా వేసిన తార్ రోడ్డు నాణ్యత ప్రమాణాలు పాటించలేదని గ్రామస్తులు ఫిర్యాదు మేరకు రోడ్డును పరిశీలించి ఎమ్మెల్యే రఘునందన్ రావు సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## ఎరువుల దుకాణాలపై అధికారుల దాడులు

**వికారాబాద్**

వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణ కేంద్రంలోని ఫర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణాలను వ్యవసాయ అధికారి బాలాజీ తో కలిసి స్థానిక ఎస్సై రవి గౌడ్ తనిఖీ చేశారు. నకిలీ మందులు విత్తనాలు రైతులకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని దుకాణదారులకు హెచ్చరించారు.
వ్యవసాయదారులకు నాణ్యమైన మందులను విత్తనాలను విక్రయించాలని, విక్రయించిన విత్తనాలకు మందులకు ఒరిజినల్ రసీదు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవి గౌడ్ తో పాటు వ్యవసాయ అధికారి బాలాజీ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జూ ఎన్టీఆర్ పుట్టిన రోజు వేడుకలు

**గోనెగండ్ల**

గోనెగండ్ల మండలంలోని స్థానిక చాంద్ సినిమా టాకీస్ లో నందమూరి తారక రామారావు పుట్టిన రోజు వేడుకలను డప్పుసప్పులతో జూనియర్ ఎన్టీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అలాగే పూలమాలలు వేసి సంబరాలు జరుపుకున్నారు అభిమానులు జూనియర్ ఎన్టీఆర్ కాబోయే సీఎం అంటూ నినాదాలు తో మార్ మ్రోగిపోయింది

## ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేయాలి

**మదనపల్లె**

జగన్మోహన్ రెడ్డి బీద పలుకులు పలుకుతూ ఏదో చాలా పేదవాడైనట్టు మాట్లాడుతూ ఉంటే నిజంగా చాలా సిగ్గేస్తుందని జనసేన పార్టీ రాయలసీమ సమన్వయ కమిటీ సభ్యులు గంగారపు రామదాసు చౌదరి విమర్శించారు.అన్నమయ్య జిల్లా మదనపల్లె జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద పలుకుల పలుకుతున్న జగన్మోహన్ రెడ్డి ఈరోజు రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ పథకానికి ఇవ్వవలసిన బకాయిలు దాదాపు 1000 కోట్లు పైగా చెల్లించక పోవడంతో ఆరోగ్యశ్రీ కింద ఉన్న ప్రైవేటు హాస్పిటల్స్ యాజమాన్యం, డాక్టర్లు ఆందోళన చెపట్టారని పేర్కొన్నారు. నవరత్నాల సంగతి ఏంటో కానీ నవనిర్మాణాలైతే బెంగళూరు, తాడేపల్లి, ఇడుపులపాయ, కడపలో, హైదరాబాదు లోటస్పాండ్, ఇలా తొమ్మిది కోటల నిర్మించి జీవిస్తూ ఉండే జగన్మోహన్ రెడ్డి నిజంగానే పేదవాడని ఎద్దేవా చేశారు.

# 'వాట్ ది ఫిష్' ఫస్ట్ లుక్ గ్లింప్స్ విడుదల

రాకింగ్ స్టార్ మంచు మనోజ్ కమ్ బ్యాక్ మూవీని ఇదివరకే ప్రత్యేకంగా అనౌన్స్ చేశారు. 'వాట్ ది ఫిష్' అనే ప్రాజెక్ట్‌కి నూతన దర్శకుడు వరుణ్ కోరుకొండ దర్శకత్వంతో పాటు కథ , స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. 'మనం మనం బరంపురం' అనేది సినిమా ట్యాగ్ లైన్.

'వాట్ ది ఫిష్' హై ప్రొడక్షన్ వాల్యూస్, అత్యుత్తమ సాంకేతిక ప్రమాణాలతో భారీ స్థాయిలో రూపొందుతోంది. పాన్-ఇండియాతో పాటు ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రాన్ని 6తిలీ సినిమాస్ విశాల్ బెజవాడ, సూర్య బెజవాడ నిర్మిస్తున్నారు. రాకింగ్ స్టార్ మనోజ్ మంచుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, టీమ్ ఫస్ట్ లుక్ గ్లింప్స్ తో ముందుకు వచ్చింది. ఇందులో మనోజ్ ని విభిన్న గెటప్‌లలో చూడవచ్చు. "ఐయామ్ ఏ బ్యాడ్ చైల్డ్.. ఐయామ్ కమింగ్ ఫర్ యూ.. ఫైండ్ ఎ ప్లేస్ టు హైడ్.. ఐయామ్ ఎ బ్యాడ్ చైల్డ్.. ది వార్ హ్యాజ్ బిగెన్.. ఫైండ్ ఎ ప్లేస్ టు రన్" అని మనోజ్ చెప్పడం క్యూరియాసిటీని పెంచుతోంది.

అటామిక్ క్రేజ్, రా, గ్రిట్, స్వాగే, గన్స్ బ్లేజింగ్ అనే పదాలు సినిమా థీమ్‌ను తెలిజేస్తున్నాయి. 'వాట్ ది ఫిష్' ఒక యూనిక్ కాన్సెప్ట్‌తో కూడిన ప్రత్యేకమైన సినిమా అని గ్లింప్స్ ద్వారా స్పష్టంగా తెలుస్తుంది. శక్తికాంత్ కార్తీక్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా ఫస్ట్ లుక్ గ్లింప్స్‌లో అందించిన కంటెంట్ లాగా చాలా క్రేజీగా ఉంది. ఈ సినిమా అడ్వెంచర్ షూటింగ్ బ్యూటీఫుల్ టొరంటో నగరం, కెనడాలోని వివిధ ప్రదేశాలలో 75 రోజుల పాటు జరగనుంది, ఈ చిత్రం లో పని చేస్తున్న ప్రతిభావంతులైన తెలుగు నటీనటులు, ప్రపంచ ప్రఖ్యాత నటీనటులు, టెక్నికల్ టీం వివరాలని త్వరలో తెలియజేస్తారు మేకర్స్.


వివిధ భాషల్లో తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

తారాగణం: మనోజ్ మంచు
















Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950